అనుమతులు తప్పనిసరి

'విశాలాంధ్ర కథనం'పై కమీషనర్ స్పందన

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక ప్రొద్దుటూరు బైపాస్‌రోడ్డులో నిర్మాణంలో ఉన్న ఓ భారీ వాణిజ్య సముదాయం పనులకు సంబంధించి ఎలాంటి అనుమతులు లేని విషయాన్ని శుక్రవారం 'విశాలాంధ్ర' దినపత్రికలో ప్రచురితమైన కథనంపై పురపాలిక కమీషనర్ రామకృష్ణ స్పందించారు. సదరు కట్టడాల యజమాని నిబంధనల మేరకు అన్ని రకాల అనుమతులు పొందాల్సి ఉందని తేల్చిచెప్పారు. ఈ మేరకు సదరు యజమానిని పురపాలిక కార్యాలయానికి పిలిపించుకొని స్పష్టం చేశారు. గతంలోనే పట్టణ ప్రణాళికా విభాగం అధికారులు నోటీసులు జారీ చేశారని గుర్తుచేస్తూ అనుమతులు పొందని పక్షంలో చట్టపర చర్యలకు ఉపక్రమిస్తామని కమీషనర్ తేల్చిచెప్పారు.

విశాలాంధ్ర

వైయస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

శనివారం 8, జూన్ 2024 8 పేజీలు

కరుణించిన రుతుపవనాలు

దంచి కొడుతున్న వానలు- పదునెక్కిన పంట పొలాలు
సేద్యాలకు ఉపక్రమించనున్న రైతులు

విశాలాంధ్ర -పులివెందుల: కాలం కలిసి రావడంతో అన్నదాతకు శుభ శకునాలు లభిస్తున్నాయి. తొలకరి పలకరింపుతో రైతన్నలు పులకరిస్తున్నారు. వానలు దంచి కొడుతుండడంతో పంట పొలాలు పదునెక్కాయి. ఇక ఏరువాక సేద్యాలకు రైతులు ఉపక్రమించనున్నారు. ఈ ఏడాది నైరుతి రుతుపవనాలు ముందస్తుగా రావడం వాటి ప్రభావం వల్ల మంచి వర్షాలు కురవడం పట్ల రైతు మోములో సంతోషం వెల్లి విరుస్తోంది. అదిగో ఇదిగో అంటూనే ఏడాది కాలం పూర్తయింది. నైరుతి రుతుపవనాలు ముందస్తుగా రావడం వీటి ప్రభావం వల్ల కాసిన్ని చినుకులు రావడం, పంట పొలాలు పదునెక్కడం అన్ని రైతన్నకు అనుకూలించాయి. ఎరువాక సేద్యలకు సమయం కూడా ఆసన్నమైంది. ఇంకేముంది ఏరువాక సాగారో అన్నో చిన్నన్న అన్న పాట గుర్తుకు వస్తోంది. తొలకరి చినుకులు రావడంతో ఏరువాక సేద్యాలపై అన్నదాతలు దృష్టి సారించారు. అక్కడక్కడ దుక్కులకు రైతన్నలు ఉపక్రమించారు. ప్రకృతి అనుకూలించి, సకాలంలో వర్షాలు వస్తే అన్నదాతకు అంతకు మించిన ఆనందం మరొకటి ఉండదు. పక్షం రోజుల్లో ఎరువాక పౌర్ణమి రానుంది. ఈలోపు సేద్యాలు పూర్తిచేసుకుని ఏరువాక పౌర్ణమి పర్వదినంలా జరుపుకోవడం రైతన్నలకు అలవాటు. శ్రావణమాసం, కార్తీక మాసం, మాఘ మాసం వచ్చే పౌర్ణమి తరహాలోనే మృగశిర కార్తె లో వచ్చే పౌర్ణమి ఏరువాక పౌర్ణమి అని పిలుస్తారు. ముఖ్యంగా రైతులు ఈ పౌర్ణమి పై మొగ్గు చూపుతారు. ఇక్కడి నుంచి రైతన్నకు ఆదాయ వ్యయాలు ప్రారంభమవుతాయి. ఖరీఫ్ సీజన్ ప్రారంభం కానున్నడంతో రైతులు కూడా హుషార్ అవుతున్నారు. వాతావరణం అనుకూలించడం తో అన్నదాతలు క్షణం తీరిక లేకుండా పొలం గట్లవైపు పరుగులు తీస్తున్నారు. ఈ సీజన్ లో వివిధ రకాల పంటలు సాగు చేయడం రైతన్నలకు పరిపాటి. ఈపాటికి వ్యవసాయ

-7లో

ప్రభుత్వ పాఠశాలను

బలోపేతం చేయాలి

- మాజీ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి

విశాలాంధ్ర-రాయచోటి: నూతనంగా ఏర్పడ పోయే ప్రభుత్వం ఉపాధ్యాయుల ఆకాంక్షల మేరకు ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని మాజీ శాసనమండలి సభ్యులు కత్తి నరసింహారెడ్డి అన్నారు. నేడు రాయచోటిలో జరిగిన ఎస్టియు మొదటి కార్యవర్గ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం తీసుకువచ్చిన 117 జీవో కారణంగా ప్రభుత్వ పాఠశాలు బలహీనపడ్డాయని , రేషనైజేషన్ ద్వారా ఉపాధ్యాయులను కుదించడం ద్వారా నాణ్యమైన విద్య పిల్లలకు అందుబాటులోకి రాలేకపోతున్నదని అన్నారు.కావున నూతనంగా ఏర్పడబోయే ప్రభుత్వం ఈ జీవోను రద్దు చేసి ఇంగ్లీష్ మీడియం తో పాటు తెలుగు మీడియం సమాంతరంగా కొనసాగించాలన్నారు. అలాగే సంఘ నాయకులతో చర్చలు జరిపి వారి డిమాండ్లను పరిష్కరించాలన్నారు. రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సాయి శ్రీనివాస్, మల్లు రఘునాథరెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ ఉద్యోగులకు రావలసిన పెండింగ్ బకాయిలను ఏర్పడపోయే నూతన ప్రభుత్వం

-7లో

జెడ్పీ చైర్మన్ పదవికి ఆకేపాటి రాజీనామా

విశాలాంధ్ర -రాజంపేట: రాజంపేట శాసనసభ్యులుగా ఎన్నికైన నేపథ్యంలో వైయస్సార్ జిల్లా జడ్పీ చైర్మన్ గా కొనసాగుతున్నటువంటి ఆకేపాటి అమర్నాథరెడ్డి తన జడ్పీ చైర్మన్ పదవికి శుక్రవారం రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించారు. ఇందులో భాగంగా ఆయన శుక్రవారం మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో కడప జిల్లా కలెక్టర్ కార్యాలయానికి చేరుకుని కలెక్టర్ విజయరామరాజును కలిసి తన రాజీనామా పత్రాన్ని అందజేశారు. ఆకేపాటి 2021 సంవత్సరంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల అనంతరం జడ్పీ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించారు. అప్పటినుంచి ఈరోజు వరకు ఆయన జడ్పీ చైర్మన్ గా కొనసాగుతూ పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. మే నెల 13వ తేదీన జరిగిన

-7లో

మేడా బ్యానర్లు దేనికి సంకేతం.!

టీడీపీ వైపు మేడా చూపు అంటూ జోరుగా ప్రచారం
చంద్రబాబుకు, పవన్ కళ్యాణ్ కు శుభాకాంక్షలు తెలుపుతూ పట్టణంలో వెలసిన బ్యానర్లు

విశాలాంధ్ర -రాజంపేట: నిన్నటి వరకు రాజంపేట అసెంబ్లీ కేంద్రం నుండి వైయస్ఆర్సీపీ తరపున ఐదు సంవత్సరాలు ఎమ్మెల్యేగా పదవిని అనుభవించిన మేడా మల్లికార్జున రెడ్డిపై నియోజకవర్గ ప్రజల్లో భారీగా వ్యతిరేకత ఉండడంతో 2024 ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి అధినేత జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా కొన్ని నియోజకవర్గాలలో అభ్యర్థులను మార్పు చేశారు. అందులో భాగంగానే సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్నటువంటి మేడా మల్లికార్జున రెడ్డికి టికెట్ ఇవ్వకుండా మాజీ ఎమ్మెల్యే, జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమర్నాథరెడ్డికి రాజంపేట టికెట్ కేటాయించారు. అప్పటినుండి టికెట్ రాకపోవడంతో వైఎస్ఆర్సిపి పార్టీకి దూరంగా ఉన్నారు. ఈ నేపథ్యంలో

-7లో

అన్నదాన పథకానికి విరాళం

విశాలాంధ్ర -పులివెందుల: పులివెందుల నియోజకవర్గం చక్రాయ పేట మండలం గండి క్షేత్రంలో నిర్వహించే శాశ్వత నిత్య అన్నదాన పథకానికి రాజంపేట మండలం పెద్దూరు ఆకేపాడు వాస్తవ్యులు శ్రీ టంగుటూరు నరసా రెడ్డి గారు కుటుంబ సభ్యులు 1,00, 116 రూపాయలు విరాళం అందజేశారు. వీరికి ప్రత్యేక దర్శనం చేయించి తీర్థ, ప్రసాదాలు, స్వామివారి చిత్ర పటం, శేష వస్త్రంతో వేద ఆశీర్వచనం అందజేసినట్లు ఆలయ అసిస్టెంట్ కమిషనర్ అలవలపాటి ముకుంద రెడ్డి తెలిపారు.

కలసపాడు సెంటర్‌లో ఘనంగా సంబరాలు

విశాలాంధ్ర-కాశినాయన : తెలుగు రాజకీయాల్లో చరిత్రాత్మక ఘట్టం: చంద్రబాబు నాయుడు గారు ఎన్నో అవమానాలను అధిగమించి, అసెంబ్లీలో సిఎం అయ్యాకే మళ్ళీ అసెంబ్లీ కి వస్తానని శపతం చేసి, ముఖ్యమంత్రిగా అడుగు పెట్టబోతున్నారు. ఇది తెలుగు ప్రజల ఆశల నూతన జ్యోతి. ఆయన నడపనున్న నాయకత్వం పట్ల, ప్రజల్లో అత్యంత విశ్వాసం నెలకొంది.ఇదే సమయంలో, పవన్ కళ్యాణ్ గారు గేమ్ చెంజర్‌గా, రాష్ట్ర రాజకీయాల్లో తనదైన ముద్రవేసి, ఎన్నో ఆటంకాలను ఎదుర్కొంటూ కూటమిని విజయ వంతంగా ముందుకు నడిపించి అసెంబ్లీలో అడుగుపెట్టబోతున్నారు. వారి ప్రగతిపరమైన వైఖరి, ప్రజల పట్ల ఉన్న కృతజ్ఞత భావం, మరింత నమ్మకాన్ని కలిగిస్తున్నాయి.ఈ సంతోషకరమైన సందర్భాన్ని పురస్కరించుకొని, శ్రవణ్ కుమార్ రెడ్డి మరియు విశ్వనాథ్ ఆధ్వర్యంలో, కేక్ కటింగ్ చేసి, స్వీట్స్ పంచి, బాణా సంచాతో ఘనంగా సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు ఘనంగా వేడుకలు జరుపుకున్నారు. ఈ వేడుకలో నారాయణరెడ్డి, ఈశ్వరరెడ్డి, బీసీసీఎల్ మల్లికార్జునరెడ్డి, మస్తాన్, భూతిస్వర్, ప్రసాద్, నవీన్, వెంకటేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ వేడుకల సందర్భంగా, నేతలు తమ ఉత్సాహాన్ని, అంకితభావాన్ని ప్రదర్శించారు. ప్రజల ఆశీర్వాదాలు, నాయకుల సంకల్పం ఒకటై, రాష్ట్ర ప్రగతిలో మరో పుట వెలుగులు నింపుతుందని ఆశిద్దాం.

రాజకీయాలలో రూపానందరెడ్డి ఓ లెజెండ్

విశాలాంధ్ర- రైల్వేకోడూరు : తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కా రూపానందరెడ్డి రాజకీయాలలో ఓ లెజెండ్ అని రాజకీయ సీనియర్ నాయకులు మాజీ ఎంపిటిసి బత్తిన ఆనంద్ యాదవ్ కొనియాడారు.తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యదర్శి బత్యాల చంగల్ రాయులు అధ్వర్యంలో శుక్రవారం ముక్కావారిపల్లిలోని రూపానం దరెడ్డి స్వగృహానికి వెళ్లి పూలబొకె అందజేసి హృదయ పూర్వక శు భాకాంక్షలు తెలిపారు.రూపానందరెడ్డి అద్వర్యంలో అరవ శ్రీధర్ శాసనసభ్యులుగా ఎన్నికవ్వడం మాకు ఎంతో గర్వంగా ఉందన్నారు. కార్యకర్తలు, నాయకులు పడిన కష్టం వృధా కాదని బత్తిన ఆనంద్ యాదవ్ తో రూపానందరెడ్డి పేర్కొన్నారు. తెలుగు దేశంపార్టీ కార్య కర్తలు నాయకులు లాల్ భాష, జి మణిదీప్తికుమార్, టంగుటూరి వెంకట కృష్ణయ్య, కిన్నెర శివ,మణి తదితరులు రూపానందరెడ్డి ని కలిసి శాలువా కప్పి పూలమాలవేసి శుభాకాంక్షలు తెలిపారు.

పెండింగ్‌లో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలి

విశాలాంధ్ర-కడప రూరల్ : ప్రభుత్వ పాఠశాలల్లో గత విద్యా సంవత్స రం రాగి జావా గుడ్లు ఉడకబెట్టిన డబ్బులు స్వీపర్స్ కు పెండింగ్ లో ఉన్న నాలుగు నెలల వేతనాలు తక్షణం విడుదల చేయాలని శుక్రవారం కడప మండల విద్యాశాఖ కార్యాలయం లో మండల విద్యాశాఖ అధికారులు నారాయ ణ, ఇర్షాద్ గార్లకు ఏఐటియుసి జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రటరీ కేసీ.బాదుల్లా, నగర అధ్యక్షులు పి సుబ్బ రాయుడు,శాంతమ్మ, నాగలక్ష్మి, టీ.వేమక్కలక్ష్మిదేవి లు వినతి త్రం సమ ర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ గత విద్యా సంవత్స రం విద్యార్థులకు ఆటం కం లేకుండా రాగిజావ, గుడ్లు ఉడకబెట్టిన కార్మికు లకు పది నెలలుగా డబ్బులు ఇవ్వకుండా అధికారు లు తిప్పుకోవడం సరైనది కాదన్నారు. నాలుగు సంవత్సరాల పైబడి ప్రభుత్వ పాఠశాలలో పారిశుద్ధ పనులు పార్ట్ టైం పేరుతో ఫుల్ టైం పనులను చేయించుకుంటూ గౌరవ వేతనం పేరిట చాలీచాల నిగా 6000/- రూపాయలు మాత్రమే చెల్లిస్తున్నారని కనీస వేతనాలు పెంచాలని కోరారు. ఆయాలకు పెండింగ్ లో ఉన్న నాలుగు నెలల వేతనాలు తక్షణమే చెల్లించాలని కోరారు. స్కూలు తెరిచినప్పుడు నుంచి మూగిసే వరకూ అక్కడే ఉండి పనులు చేస్తూ వస్తున్న ఆయాలకు అమ్మఒడి నిధుల నుండి కాకుం డా బడ్జెట్ యందు ప్రత్యేకంగా నిధులు కేటాయించి వేతనాలు చెల్లించాలని,నెల,నెల వేతనాలు అందేటట్లు చూడాల న్నారు ఇవ్వాలి. విద్యార్థుల సంఖ్య అనుగుణంగా ఆయాల సంఖ్యను పెంచాలని,స్కూల్ విలీనంలో ఆయాలకు ఇంకొక్కచోట పనిని కల్పించాలి. నీటి సౌకర్యం లేనిచోట కల్పించాలనీ ఒకసారి ఆయాగా నియమించిన తరువాత ఎటువంటి పరిస్థితులలో తొలిగించరాదన్నారు.

నూతన ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి కృషి చేయాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : రాష్ట్రంలో నూతనంగా ఏర్పడే ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి మరియు పరిరక్షణకు కృషి చేయాలని ఎస్ టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ రామాంజనే యులు పేర్కొన్నారు. ఎస్ టి ఎఫ్ జిల్లా కార్యాలయంలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన ప్రభుత్వానికి అభినందనలు తెలియజేశారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ ప్రకారం మెగా డీఎస్సీ ప్రకటిస్తూ మొదటి సంతకం చేయాలన్నారు. ఖాళీగా ఉన్న 28 వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసే విధంగా మెగా డీఎస్సీ ప్రకటించాలన్నారు . జీవో 117 ను రద్దు చేస్తామని ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలన్నారు. జీవో 117 కారణంగా రాష్ట్రంలో 12 వేల పాఠశాలలో సింగర్ టీచర్ స్కూల్ గా మారిపోయినందున విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రతి ప్రాథమిక పాఠశాలలో కనీసం ఇద్ద రూ ఉపాధ్యాయులు ఉం డేలా, ప్రతి ఉన్నత పాఠ శాలలో తగినంత మంది సబ్జెక్టు టీచర్లు ఉండే విధంగా తగు నిర్ణయం ప్రకటించా లన్నారు. రాష్ట్రంలో అన్ని పాఠశాల లో తెలుగు, ఇంగ్లీష్ మీడియం రెండిం టినీ కొనసాగించాల న్నారు. 1 నుండి 5వ తరగతి ను ఒకే పాఠశాలగా నిర్వహిం చేందుకు తగు చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధం గా మెరుగైన పిఆర్సి ని , లేదా ఐ ఆర్ ను ప్రకటిం చాలన్నారు. రాష్ట్రమంతా విద్యార్థులకు ఒకే సిలబస్ ఉండే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్ర మంలో ఎస్ టి ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుపాకుల మురళి జిల్లా గౌరవ అధ్యక్షులు ఆవుల శ్రీనివాసులు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ రామచంద్ర, జిల్లా కార్యదర్శులు బి చంద్రశేఖర్, కోప్పూరి నాగరాజు, శ్రీరాములు, సలాం పాల్గొన్నారు.

హమారే బారా సినిమా ప్రదర్శనపై కలెక్టర్,ఎస్పీలకు ఫిర్యాదు

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : ఇస్లాంకు, పవిత్ర మైన ఖురాన్ కు వ్యతిరేకంగా నిర్మించిన "హం దో - హమారే బారా" అనే హిందీ సినిమాను వెంటనే ప్రదర్శించకుండా నిషేధించాలని వివిధ రాజకీయ పార్టీల నేతలు, ప్రజాసంఘాల నాయకు లు శుక్రవారం జిల్లా కలెక్టర్ విజయరామరాజు, జిల్లా అదనపు ఎస్పీ లకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ ఇస్లాం సంప్రదాయం, సంస్కృతి ముస్లింలు, ముస్లిం మహిళల నిబద్ధత, వారి వ్యక్తిగత జీవితాలను వక్రీకరిస్తూ అన్ను కపూర్ అనే దర్శకనిర్మాత సదరు హిందీ సినిమాను నిర్మించి ముస్లింల మనోభావాలను తీవ్రంగా గాయపరిచినట్లు ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా దైవ గ్రంథమైన పవిత్ర ఖురాన్ లోని సూర బకరాను వక్రీకరిస్తూ ట్రైలర్ విడుదల చేశారని ఆరోపించారు. శుక్రవారం రోజున సినిమా విడుదల కానున్న దృష్ట్యా కడప జిల్లాలో ఈ చిత్ర ప్రదర్శన నిలిపివేయాలని కోరారు. ఈ ట్రైలర్లో ఇస్లాం, ఖురాన్ కు వ్యతిరేకంగా సినిమా చూపించారని విమర్శించారు .ముస్లిం మహిళలను కించపరుస్తూ, ఇస్లాం సంప్రదాయాన్ని అవహేళన చేస్తూ ఇష్టం వచ్చిన రీతిన ఆర్ఎస్ఎస్ భావజాలంతో సదరు చిత్రాన్ని నిర్మించారని ఆరోపించారు. అందువల్ల భారతీయ సినిమాటోగ్రఫీ చట్టం కింద ఈ సినిమాను నిషేధించాలని డిమాండ్ చేశారు. అలాగే సదరు చిత్ర నిర్మాత, దర్శకులు నటీనటు లపై కూడా చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కోరారు. లేని పక్షంలో ప్రజాస్వామ్య యుతంగా సదరు సినిమాను నిషేధించే వరకు ఆందోళనలు చేపడతామని వారు హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మైనార్టీ విభాగ ఉపాధ్యక్షుడు మొహమ్మద్ అలీ ఖాన్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అమీర్ బాబు, ప్రముఖ సంఘ సేవకుడు సలావుద్దీన్, జేఏసీ జిల్లా కన్వీనర్ బాబు భాయ్, మత గురువు అబ్దుల్ రెహమాన్, ఏ మైనార్టీ ఫోరం రైట్స్ నేత దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

పీఏసీ చైర్మన్‌కు శుభాకాంక్షలు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : జనసేన పార్టీ పీఏసీ చైర్మన్, తెనాలి ఎమ్మెల్యే నాదెండ్ల మనోహర్‌ను జమ్మలమడుగు నియోజకవర్గం ఆ పార్టీ కోఆర్డినేటర్ దేరంగుల జగదీష్ శు క్రవారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. జగదీష్ ఎమ్మెల్యే మనోహర్‌తో పలు అంశా లపై చర్చించారు. మనోహర్‌ను దుశ్శాలు వలు, పూలమాలలతో జగదీష్ సత్కరించారు.

చిలమకూరులో కూటమి శ్రేణుల సంబరాలు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : జమ్మలమడుగు ఎమ్మెల్యేగా ఆదినారాయణరెడ్డి విజయం సాధించిన నేపథ్యంలో మండల పరిధిలోని చిలమకూరు గ్రామంలో కూటమి శ్రేణులు సంబరాలు చేసుకున్నాయి. కేకును కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. అనంతరం భారీ ర్యాలీ నిర్వహించారు. ఆదినారాయ ణరెడ్డి, టీడీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి భూపేష్‌రెడ్డి సారధ్యంలో గ్రామాభివృద్ధికి బాటలు పడతాయని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా వేసవి శిక్షణా శిబిరాలు ముగింపు

విశాలాంధ్ర-అట్లూరు : అట్లూరు శాఖా గ్రంథాలయం నందు శుక్రవారం వేసవి శిక్షణ శిబిరాలు ముగింపు కార్యక్రమం ఘనంగా జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల అభివృద్ధి అధికారి ఎస్. అమానుల్లా పాల్గొన్నారు. ఆయన మాట్లాడు తూ విద్యార్థులు గ్రంథాలయాన్ని సద్విని యోగం చేసుకోవాలని కోరినారు. మండల విద్యాశాఖ అధికారి ఎస్. ఖాదరవల్లి మాట్లా డుతూ విద్యార్థులు పుస్తక పఠనం మంచి అలవాటు అని కోరినారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం మరి యు ఆటల పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు వారి చేతుల మీదగా ఇవ్వడమైనది. ఈ కార్యక్రమంలో మండల ఏవో భాస్కర్ బాబు, పంచాయతీ కార్యదర్శి సుబ్బరాయుడు సి ఆర్ పి రమణారెడ్డి పాల్గొన్నారు. ఈ సమ్మర్ క్యాంపులో పాల్గొన్న ప్రతి విద్యార్థికి కన్సోలేష న్ బహుమతి ఇవ్వడమైనది. గ్రంథాలయ అధికారి ఎం సుధాకర్ తెలియజేసినారు.

పంపు ఆపరేటర్‌ను తొలగించి నీటి సమస్యను పరిష్కరించాలి

చిలమకూరు కూటమి నేతల వినతి

విశాలాంధ్ర-యర్రగుంట్ల : చిలమకూరు గ్రామ పంచాయతీ పంపు ఆపరేటర్ రామకృష్ణను వెంటనే తొలగించి గ్రామస్తుల నీటి సమస్యను పరిష్కరించాలని కూటమి పార్టీల నేతలు వినతి చేశారు. రామకృష్ణ విధి నిర్వహణలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్న కారణంగా ప్రజలకు నీటి కష్టాలు ఉత్పన్నమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గత రెండు రోజులుగా గ్రామంలో నీటి సరఫరా ఆగిపోయిందని దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని గుర్తుచేశారు. పంపు ఆపరేటర్‌గా పనిచేయాల్సిన రామకృష్ణ ఉన్నతాధికారి వలె వ్యవహరిస్తూ నీటి సరఫరాను నిర్లక్ష్యం చేస్తున్నారని వాపోయారు. ఈ విషయాన్ని స్థానిక అధికారుల దృష్టికి తీసుకుపోయామన్నారు. రామకృష్ణను వెంటనే తొలగించి నీటి సరఫరా సక్రమంగా జరిగేలా జిల్లా కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారి చర్యలు తీసుకోవాలని వారు వినతి చేశారు. కార్యక్రమంలో కూటమి పార్టీల నేతలు బాల వెంకటరెడ్డి, నాగేశ్వరరెడ్డి, వేణుగోపాలాచారి, ఎంపీటీసీ నవీన్‌కుమార్, అరవింద్, పులికొండ తదితరులు ఉన్నారు.

అండగా ఉంటాం.. అధైర్యపడొద్దు

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి మాట్లాడుతూ మేము మా ప్రాణాలను సైతం లెక్క చేయక మీకు తోడుగా ఉంటామన్నారు. నియోజక వర్గంలోని కార్యకర్తలకు నాయకులకు అనుక్షణం అండగా ఉంటామని ఎవరూ అధైర్యంలో పడవద్దని వైయస్సార్సిపి నియోజక వర్గం బాధ్యుడు ఎమ్మెల్సీ డీసీ గోవింద రెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో గెలుపు ఓటమిలో సాధ్యమే అన్నారు ప్రతి ఒక్కరూ వైయస్ జగన్ మోహన్ రెడ్డి వెంట నడవాల్సిన తరుణమిదన్నారు నియోజకవర్గం లో పార్టీకి ఓట్లు వేసి ఎమ్మెల్యే సుధమ్మ గారిని గెలిపించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే కూటమి నాయకులు అధికారం చేపట్టిన వారు అభివృద్ధి సంక్షేమం కొనసాగించాలని లేకపోతే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు బద్వేలు నియోజకవర్గం లో అనేక అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. నియోజకవర్గంలో ఎవరికి ఎలాంటి ఇబ్బందులు జరిగిన ఎమ్మెల్సీగా నేను నా కుమారుడు ఆదిత్య,ఎమ్మెల్యే సుధమ్మ రమణారెడ్డి పూర్తిస్థాయిలో అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

సంబరాల్లో ఎన్డీఏ కూటమి శ్రేణులు

విశాలాంధ్ర - వీరబల్లి : రాజంపేట నియోజక వర్గం వీరబల్లి మండల కేంద్రం నందు రాష్ట్రవ్యాప్తంగా ఇండియా కూటమి సాధించిన విజయాన్ని వీరబల్లి మండలం ఎన్డీఏ కూటమి శాంతియుత బైక్ ర్యాలీ నిర్వహిస్తూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్అంబేద్కర్ గారికి పాలాభిషేకం నిర్వహించి బస్టాండ్ నందు పేలుస్తూ కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. తదనంతరం కూటమి అభ్యర్థులు మాట్లాడుతూ అవుతున్న నారా చంద్రబాబు నాయుడు గారికి ముందస్తుగా శుభాకాంక్షలు తెలియజేస్తూ భారతదేశంలో పోటీ చేసిన అన్ని స్థానాల్లో గెలిచిన ఏకైక పార్టీ జనసేన పార్టీ అని తెలియజేస్తూ, ఎన్డీఏ కూటమి అభ్యర్థులు అంటే అన్నదమ్ములు మాదిరి కలిసి ఉంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వీరబల్లి మండలం జనసేన మండల అధ్యక్షులు పవన్ కుమార్ తెలుగు యువత పార్లమెంట్ కార్యదర్శి సాయి రాజు మరియు తెలుగు యువత మండల్ అధ్యక్షుడు వెంకటరమణ కూటమి అభ్యర్థులు శ్రీనివాస్,మస్తాన్, నాని, దినేష్, సాయి, సుధీర్, బాలాజీ, చిరంజీవి, ఆసిఫ్,సురేష్, విష్ణు, హరి, వినోద్,హరీష్ పాల్గొన్నారు.

ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారానికి చొరవ చూపాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఎన్నికల అనంతరం రాష్ట్రంలో ఏర్పడిన నూతన ప్రభుత్వం అయినా ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కారించాలని కడప ఎస్‌టియు భవన్ లో ముఖ్యుల సమావేశం సందర్భంగా ఎస్‌టియుఏపి రాష్ట్ర ఉపాధ్య, ప్రధాన కార్యదర్శి శ్రీ సాయి శ్రీనివాస్,మల్లు రఘునాథరెడ్డి కోరారు. గత ప్రభుత్వం రాష్ట్రంలోని ఉద్యోగ ఉపాధ్యా యులను ఐదు సంవత్సరాల పాటు వేధించినందుకు ఈ ఎన్నికల్లో తగిన మూల్యం చెల్లించుకుందని. ప్రస్తుతం ఉద్యోగ ఉపాధ్యాయుల అభిమతానికి అనుగుణంగానే కొత్త ప్రభుత్వం ఏర్పడిందని ఈ కొత్త ప్రభుత్వం అయినా ఈ రాష్ట్రంలోని ఉద్యోగుల మనోభావాలకు అనుగుణంగా పనిచేయాలని, సాధారణ ఎన్నికల్లో అనారోగ్య కారణాలవల్ల గైర్హాజరైన ఉద్యోగులకు వివిధ జిల్లాల కలెక్టర్లు ఇచ్చిన చార్జ్ మెమోలను వెనక్కి తీసుకోవాలని, 12వ పిఆర్సి అమలులో భాగంగా తక్షణమే మధ్యంతర భృతిని ప్రకటించాలని ,పాఠశాల విద్యలో 117 జీవో రద్దు చేయాలని,ఇంగ్లీష్ మీడియం తో పాటు తెలుగు మాధ్యమాన్ని కూడా ప్రభుత్వ పాఠశాలలో కొనసాగించాలిసమస్యల పరిష్కారం కొరకు ఉద్యోగ ఉపాధ్యా య సంఘాలతో బాధ్యతలు తీసుకున్న వెంటనే చర్చలు జరపాలని ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎల్ సాయి శ్రీనివాస్ మరియు మల్లు రఘునాథ రెడ్డి గారు ఆంధ్రప్రదేశ్లో ఏర్పడ బోయే కొత్త ప్రభుత్వాన్ని అభ్యర్థించారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే.సురేష్ బాబు,పి.రమణారెడ్డి, కే.బాలగంగి రెడ్డి మరియు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఇలియాస్ భాష, సంగమేశ్వర్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్లు సుబ్రహ్మణ్యం, రవిశంకర్ రెడ్డి, శివారెడ్డి, రీజియన్ కన్వీనర్ కృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు సుబ్బా రెడ్డి,కడప నగర శాఖ అధ్యక్షుడు సాదిక్ ఆలీ, మాజీ ఎంఈఓరత్నస్వామి తదితరులు పాల్గొన్నారు.

కడప ప్రజలకు కృతజ్ఞతలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : అతి తక్కువ కాలంలో కాంగ్రెస్ పార్టీ మీద ఉన్న నమ్మకంతో భారీ ఓట్ల శాతాన్ని ఇచ్చిన ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతూ కాంగ్రెస్ పార్టీ కడప పార్లమెంట్ నియోజకవర్గం ఇంచార్జ్ సయ్యద్ గౌస్ పీర్ ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంత తక్కువ సమయంలో తమకు మంచి ఓట్ల శాతం ఇచ్చినందుకు కడప ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రోత్సాహంతో ఇలాగే ముందుకు వెళ్తామని, ప్రజల తరపున నిలబడ తామని, కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ప్రజల కోసమే పనిచేస్తుందని, అలాగే మంచి ఎండలో ఆ ఎండలకు భయపడకుండా ప్రచారంలో మాకు అండదండగా ఉన్న కార్యకర్తలకు, అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల తీర్పును శిరసావహిస్తామని, కడప ఎమ్మెల్యేగా గెలిచిన మాధవి రెడ్డి కి అభినందనలు తెలిపారు. ఎమ్మెల్యేగా మీ పయనం అభివృద్ధి వైపు ఉండాలని, అభివృద్ధి కి సహకరిస్తామని తప్పు జరిగితే ప్రశ్నించడానికి వెనుకాడమని, మీరు మరో అంజాద్ భాష కావద్దని, ప్రజలకు అందుబాటులో ఉండాలని హితవు పలికారు. మోడీ ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్పారని, ప్రజల వ్యతిరేకతను ఓట్ల రూపంలో చూపించారని ఫలితాలను చూస్తే అర్థమవుతుంది. రాహుల్ గాంధీని ప్రజలు నమ్మి ఓట్లు, సీట్ల రూపంలో తమ మద్దతు తెలిపారని, రాహుల్ గాంధీ ప్రచారంలో ఎప్పుడు రాజ్యాంగ పుస్తకాన్ని వెంట తీసుకు వెళ్తూ రాజ్యాంగ వ్యతిరేకులకు, మతతత్వ పార్టీలకు తగిన బుద్ధి చెప్పాలని కోరుకున్నారు. మన దేశం లౌకిక దేశం అందరూ సమానమే అని ముందుకు సాగారు అని వివరిస్తూ, దేశ ప్రజలకు కాంగ్రెస్ తరపున కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : గత నాలుగో తారీఖు నా జరిగిన ఓట్ల లెక్కింపులో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎవరూ ఊహించని అంతగా 11 ఎమ్మెల్యే సీట్లు 4 ఎంపీ సీట్లు రావడం ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నది గత ఐదు సంవత్సరాలుగా జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత నవరత్నాల కార్యక్రమంలో భాగంగా 24 రకాల సేవలను అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి నూటికి 99% వాగ్దానాన్ని నెరవేర్చడం జరిగిందని గతంలో ఏ ముఖ్యమంత్రి గానీ దేశంలో ఏ రాష్ట్రంలో కానీ ఇన్ని సంక్షేమ పథకాలు ప్రజలకు అందించిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారు కానీ ప్రజలు ఈ విధంగా తీర్పు వస్తుందని ఎవరు ఊహించలేదు . ఇప్పుడు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఓటమిని అంగీకరిస్తూ. తెలుగుదేశం పార్టీ కూటమిని అభినందిస్తూ. ఎలక్షన్లకు ముందు చంద్ర బాబు సూపర్ సిక్స్ వాగ్దానాన్ని నెరవేర్చాలని పెన్షన్లను 4000 చేస్తూ గత మూడు నెలల కు సంబంధించి 3000 ప్లస్ 4000 మొత్తం 7000 ఇస్తారని బస్సుల్లో రాష్ట్రమంతా మహిళలకు ఉచిత ప్రయాణం చేస్తారని అమ్మ ఒడి ద్వారా కుటుంబంలోని అందరు పిల్లలకు 20,000 ఇవ్వడం జరుగుతుందని. ప్రతి మహిళ కు 18 సంవత్సరాలు నిండిన వారికి ప్రతి నెల 1500 ఇవ్వడం జరుగుతుందని ప్రతి సంవత్సరం నిరుద్యోగులకు 20 లక్షల ఉద్యోగాలను కల్పించడం జరుగుతుందని నిరుద్యోగ భృతి 2000 రూపాయలు ఇవ్వడం జరుగుతుందని మెగా డీఎస్సీ ప్రకటిస్తామని రైతు భరోసా ప్రతి సంవత్సరం 20,000 ఇస్తామని ఇంకా ఈ ఐదు సంవత్సరాల్లో విద్యుత్ చార్జీలు గాని అదనపు పన్నులు గాని వెయ్యిబోమని మద్యం తాగేవారికి గతంలో ఇచ్చిన విధంగానే తక్కువ ధరకే అన్ని రకాల బ్రాండ్లు ఇవ్వడం జరుగుతుందని అందువల్ల ప్రజలందరూ ఆకర్షితులై చంద్రబాబు గారిని నమ్మి పట్టం కట్టారని ఈ హామీలన్నీ నెరవేర్చా లని వారు నెరవేరిస్తే మా పార్టీ కూడా పూర్తి మద్దతు తెలియజేస్తుందని ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలని కోరుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాపై నమ్మకంతో నా కుటుంబం పై నమ్మకంతో నాకు ప్రభుత్వ సలహాదారునిగా పంచాయతీరాజ్ అండ్ రూరల్ డెవలప్మెంట్ ఇవ్వడం జరిగిందని ఆ పదవికి నేను రాష్ట్రవ్యాప్తంగా తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించడం తనిఖీ చేయడం జరిగిందని ఇప్పుడు నా పదవికి నేను రాజీనామాను చీఫ్ సెక్రటరీ ఆంధ్ర ప్రదేశ్ వారికి పంపించడం జరిగిందని ఇంతవరకు నాకు సహకరించిన ప్రభుత్వ అధికారుల కు ప్రజలకు హృదయపూర్వక నమస్కారాలు తెలియజేసుకుంటున్నట్లు నాగార్జున రెడ్డి అన్నారు.

సమ్మర్ క్యాంప్ విజయవంతం

విశాలాంధ్ర - వీరబల్లి : వీరబల్లి మండలంలో నెలరోజులు గా నిర్వహిస్తున్న 10 సంవత్సరాల నుండి 15సంవత్సరాల వయసు పిల్లలకు వీరబల్లి బ్రాంచ్ లో ప్రతిరోజు సమ్మర్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. ఈ దినం ఆఖరి రోజు కనుక స్థానిక ఎంపీడీఓ రామచంద్రారెడ్డి చేతుల మీదుగా పిల్లలకు ప్రైజులు ఇవ్వడం జరిగిం ది. ఈ కార్యక్రమం లో స్థానిక పంచాయతీ సెక్రటరీ వరప్రసాద్ లైబ్రరీ అసిస్టెంట్ లక్ష్మి పాల్గొన్నారు.

బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే రాముడు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రాయచోటి పట్టణంలోని మదనపల్లి రోడ్డులో వున్న పి సి ఆర్ కళ్యాణమండపం యజమాని చెన్న కేశవ తండ్రి అనారోగ్యం కారణంగా తిరుపతిలోని మదర్ హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న రాయచోటి ఎమ్మెల్యే మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి శుక్రవారం ఆసుపత్రి వద్దకు వెళ్లి బాధితున్ని పరామర్శించారు. ఈ సందర్భంగా బాధితుడి ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకుంటావని ధైర్యంగా ఉండాలని బాధితుడికి ఎమ్మెల్యే ధైర్యం చెప్పారు. అలాగే మండల పరిధిలోని యండపల్లి గ్రామం బోయపల్లెలో రెండు రోజుల క్రితం వైసీపీ కార్యకర్తలు దాడిలో టిడిపి అనుచరుడు ఉసికాయల సిద్దార్థ గౌడ్ తలకు బలమైన గాయం కావడంతో తిరుపతి లోనే స్విమ్స్ హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్నగాలివీడు మండలం బురుజు పల్లిలో గల మండిపల్లి అనుచరుడు సూర్య నారాయణ రెడ్డి ఇటీవల ప్రమాదానికి గురై మెడిగో హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్న వారిని కూడా ఆసుపత్రుల వద్దకు వెళ్ళి వారిని పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకొని వారికి ఎమ్మెల్యే ధైర్యం చెప్పారు.

యర్రగుంట్లలో చోరీ

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక కడప రోడ్డుకు చెందిన లింగాల బాలగంగిరెడ్డి ఇంటిలో గురువారం రాత్రి చోరీ జరిగింది. బాలగంగిరెడ్డి సోదరుడు రాజశేఖర్‌రెడ్డి తెలిపిన వివరాల మేరకు ఎవరు లేని సమయంలో దొంగలు ఇంటిలోకి ప్రవేశించి లక్ష75వేలు నగదు, 18తులాల బంగారు ఆభరణాలు దోచుకెళ్లినట్లు ఆవేదన వ్యక్తం చేశారు. సంఘటనా స్థలాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. దొంగలు మరికొన్ని ఇళ్లలో చోరీకి యత్నించినట్లు సమాచారం.

విజ్ఞాన సోపానాలు గ్రంథాలయాలు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: విజ్ఞాన సోపానాలు గ్రంథాలయాలని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ దిలీప్ కుమార్ పేర్కొన్నారు.శుక్రవారం సంబేపల్లి శాఖగ్రంథాలయంలో జరిగిన బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మే 15 నుండి జూన్ 7 వరకు వేసవి శిక్షణ శిబిరాలు సంబేపల్లి గ్రంథాలయ శాఖలో నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పుస్తక పఠనం ద్వారా తమ జ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చు అన్నారు . గ్రంథాలయాలలోని పుస్తకాలలో ఉన్న ప్రపంచ చరిత్ర అంతా మీ కళ్ళ ముందు కనిపిస్తుందని తెలిపారు. విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరాలంటే గ్రంథాలయాలు ఎంతో దోహదపడ తాయన్నారు . ప్రతి ఏడాది వేసవిలో నిర్వహించే సమ్మర్ క్యాంప్ ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థుల మేధాశక్తిని పెంచేలా సమ్మర్ క్యాంప్ నిర్వహించిన గ్రంథాలయ శాఖ అధికారి రెడ్డి శేఖర్ ను ఈ సందర్భంగా అభినందించారు.సమ్మర్ క్యాంపులో నిర్వహించిన వ్యాసరచన, డ్రాయింగ్ ,క్యారమ్స్ పోటీలందు గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమం లో గ్రంథాలయ అధికారి రెడ్డి శేఖర్ ఉపాధ్యాయులు మధుసూదన్ రెడ్డి శశికళ, సుశీల, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అరాచక పాలనకు చరమ గీతం

విశాలాంధ్ర - వేంపల్లి: సార్వత్రిక ఎన్నికల్లో వైకాపా అవినీతి అరాచక పాలనకు ప్రజలు చరమ గీతం పాడి సమర్ధ పాలకునికి పట్టం కట్టడం సంతోషకర విషయమని భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరి ప్రసాద్ అన్నారు . బుధవారం నాడు రాష్ట్రంలో ఎన్ డి యే కూటమి విజయం సాధించిన సందర్భంగా స్థానిక కూటమి నేతలతో కలిసి బాణా సంచా పేల్చి, కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు అనంతరం అయన విలేకరులతో మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి గారి పాలనలో ప్రజలు విసిగి వేసారి పోయారని అన్నారు .మాట్లాడితే ఎక్కడ కేసులను ఎదుర్కోవలసి వస్తుందని బాధ పడే వారని అన్నారు . రాష్ట్రంలో ఉన్న సహజ సంపదను మెత్తం దోచేశారని అన్నారు .సంక్షేమం పేరుతొ రాష్ట్రాన్ని సంక్షోభం లోకి నెట్టారని చెప్పారు రానున్న రోజుల్లో రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ తో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు డాక్టర్ హరీష్,నాగేంద్ర,మల్లి, బీజేపీ నాయకులు సుస్మా, సునీల్ , ప్రసాద్ రెడ్డి, టీడీపీ నేతలు ఎద్దుల కొండయ్య, నామా వేమ కుమార్,జగదీష్ ,నాగా భూషణం, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నేడు మంచలమ్మ తిరుణాల

విశాలాంధ్ర - సుండుపల్లె : మండలం జి రెడ్డివారిపల్లె పంచాయతీలోని కస్పా తూర్పు భాగాన వెలసి ఉన్న శ్రీ మంచాలమ్మ తిరుణాల మొదలవుతుందని ఆలయ కమి టీ సభ్యులు తెలిపారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు,అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారన్నారు.

కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి: ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. స్థానిక అన్నమయ్య జిల్లా కేంద్రం లోని ఏఐఎస్ఎఫ్ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాధవ్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశం లో వారు మాట్లాడుతూ కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా టెక్నో, ఒలంపియాడ్, ఐఐటి, జేఈఈ మెయిన్స్, నీట్ ,ఎంసెట్ తదితర కోచింగ్ ల పేరుతో విద్యార్థుల దగ్గర నుండి లక్షలాది రూపాయలను వసూలు చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వారి విద్యాసంస్థల కు హాస్టల్ అనుమతులు లేకపోయినా వేలాది మంది విద్యార్థులతో హాస్టల్స్ ని నడుపుతున్నారని ఈ విషయం జగమెరిగిన సత్యం అని ,అయినా కూడా జిల్లా విద్యాశాఖ అధికారులు వాళ్లపై కనీ సం కన్నెత్తి కూడా చూడటం లేదు అని వారు అసహనం వ్యక్తం చేశారు. హాస్టల్లో ఉన్న విద్యార్థులకు కాషన్ డిపాజిట్ , దోబి ,పాకెట్ మనీ, తదితర పేర్లతో ఫీజులు కట్టించుకుంటు న్నారని ఎన్నిసార్లు వీటిపై ఫిర్యాదులు చేసిన పట్టించుకునే నాధుడే లేరని వారు మండి పడ్డారు. ప్రభుత్వం ప్రింట్ చేసిన పాఠ్య పుస్తకాలను కాకుం డా కార్పొ రేట్ విద్యాసంస్థల్లో సొంతంగా పబ్లికేషన్స్ ఏర్పాటు చేసుకొని పదివేల నుండి 15వేల రూపాయల వరకు వసూలు చేస్తున్నారని కార్పొరేట్, ప్రైవేట్ విద్యా సంస్థల్లో ఇన్ని ప్రభుత్వ వ్యతిరేక కార్యక్రమా లు జరుగు తున్నప్పటికీ విద్యాశాఖ అధికారులు కనీసం చలనం లేకుండా నిమ్మకు నీరెత్తినట్టు ఉండడం చాలా విడ్డూరమని వారు అన్నారు. కార్పొరేట్ విద్యా సంస్థలలో ఈ అధిక ఫీజుల దోపిడీని అరికట్టాలని ,ఫీజు రెగ్యులేషన్ చట్టాన్ని అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు లూయి సా, గంగారాణి, భవిత, జస్వంత్, శివనాయక్, పాల్గొన్నారు.

కార్మిక సమస్యలు పరిష్కారానికి చొరవ చూపాలి: ఏఐటీయూసీ

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: మే 13వ తేదీన జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో గెలిపొంది రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పాటు చేయబోతున్న టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు నాయుడు గారికి ఏఐటీయూసీ అన్నమయ్య జిల్లా సమితి తరపున అభినందనలు తెలియజేస్తున్నామని నూతన టిడిపి ప్రభుత్వం కార్మిక హక్కుల పరిరక్షణ కోసం కార్మిక సమస్యలు పరిష్కారం కొరకు చొరవ చూపాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ కోరారు. శుక్రవారం రాయచోటి పట్టణంలోని ఏఐటీయూసీ కార్యాలయంలో ఏఐటీయూసీ రాయచోటి పట్టణ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సాంబశివ మాట్లా డుతూ గతంలో వైసీపీ ప్రభుత్వం కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల ను పర్మినెంట్ చేస్తామని చెప్పి మాట తప్పిందని , కార్మికు దకు, ఉద్యోగుల కు ఇచ్చిన హామీల ను అమలు చేయలేని కారణంగా కార్మికులు, ఉద్యోగులు వైసీపీ ప్రభుత్వాన్ని ఓడించారని తెలిపారు. కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని,సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, అంగన్వాడీల సమ్మె సందర్భంగా ఇచ్చిన హామీలను నూతన ప్రభుత్వం అమలు చేయాలని కోరారు. విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణ ఆపాలని,కడప లో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షు, కార్యదర్శులు సురేష్ కుమార్,నేలపాటి శ్రీనివాసులు, మురళి,రమణ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే మాధవి రెడ్డికి బ్రాహ్మణ సంఘం మద్దతు

విశాలాంధ్ర - వేంపల్లి: కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డికి బ్రాహ్మణ సంఘం మద్దతు ప్రకటించినట్లు ఆ సం ఘం జిల్లా అధ్యక్షుడు ప్రసాద్ రావు తెలి పారు. ఆయన మాట్లాడుతూ బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా నిరు పేద బ్రాహ్మణుల కు ఆదుకొనేందుకు సిఎంగా బాధ్యతలు చేపట్టే చంద్ర బాబు దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. 2014 లో టీడీపీ అధికారంలోకి వచ్చినప్పుడు నిరు పేద బ్రాహ్మణులకు బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా ఆదుకోవడం జరిగిందని తెలి పారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు బ్రాహ్మణు లు అందరూ సహకరించినట్లు చెప్పారు. బ్రాహ్మణ కార్పొ రేషన్ ను పునరుద్ధరణ చేసి వాటి ద్వారా సంక్షేమ పథకాలు మంజూరు చేయ డంతో పాటు ఆర్థికంగా ఆదుకోవాల ని కోరారు.

నేటి నుంచి మంచాలమ్మ తిరుణాల

విశాలాంధ్ర - సుండుపల్లి : మండల పరిధిలోని ముడుంపాడు పంచాయతి పించ కుడి కాలువ గట్టు పైవెలసి ఉన్న మంచాలమ్మ తిరుణాల ఉత్సవాలు నేటి నుంచి నిర్వహిస్తున్నట్లు ఆలయ పూజారి సుబ్బరాయుడు తెలిపారు. వైకాపా మండల కన్వీనర్ రామస్వామిరెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని, ఇందులో భాగంగా ఉదయం మహా గణపతి పూజ, స్వస్తివాచనం, కలశ స్థాపన,అమ్మవారికి అభిషేక పూజ లు, ప్రత్యేక అలంకరణలతో భక్తుల కు దర్శనం కల్పించి తీర్థప్రసాదాలు అందజేస్తారని తెలిపారు.సాయంత్రం 6 గంటల కు కురవపల్లి నుండి దేవరయొద్దు అమ్మ వారి గుడికి వచ్చే కార్యక్రమాన్ని నిర్వహిసారన్నారు. 9వ తేదీ అమ్మ వారికి అభిషేకం ప్రత్యేక పూజలు,పదవ సోమవా రం అమ్మ వారికి అభి షేకము హెూమము పూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహించి సాయంత్రం అన్నదానం చేపడతారని రాత్రి 9 గంటలకు హరికథా కాలక్షేపం ఉంటుందని తెలిపారు.

బలిజలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించి, మంత్రి పదవులు ఇవ్వాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఆంధ్ర రాష్ట్రంలో సుస్థిర ప్రభుత్వాన్ని నెలకొల్పేందుకు ఎన్డీయే కూటమి అభ్యర్థులుగా గెలిచిన రాష్ట్ర అధినాయకత్వానికి ఎమ్మెల్యే, ఎం పి లకు తమ బలిజ సేన తరపున హృదయపూర్వక శుభాకాంక్షలు అభినందనలు తెలియజేస్తు న్నామని రాష్ట్ర కార్యదర్శి గీతాంజలి, విద్యాసంస్థల అధినేత ఎస్ వి రమణ బలిజ సేన కడప జిల్లా అధ్యక్షులు మురళీకృష్ణ, అన్నమయ్య జిల్లా అధ్యక్షులు కే ఎస్ నరసింహ , రాష్ట్ర మహిళా కార్యదర్శి రెడ్డి రాణి రాష్ట్ర కార్యదర్శి ఎద్దుల అనంతరాయులు అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షులు అబ్బి గారి గోపాల్ , రైల్వే కోడూరు నియోజకవర్గ అధ్యక్షులు సుంకర రవిచంద్రలు తెలిపారు. శుక్రవారం కడప నగరంలోని ప్రెస్ క్లబ్ లో పాత్రికేయుల సమావేశం వారు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర కొత్త మంత్రి వర్గం లో అత్యంత వెనుకబ డిన రాయలసీమ 8 జిల్లా ల నుండి ఎక్కువ మందిని మంత్రి వర్గం లోకి తీసుకోవాలని కోరారు.ఎన్నో ఆశలతో గతంలో యెన్నడూ లేని విధంగా వైసిపి ప్రభుత్వాన్ని దించి అభివృద్ధి కోరి రాయలసీమ లో మెజారిటీ కూటమి అభ్యర్థులను గెలిపించు కోవడంలో పవన్ కళ్యాణ్ బలిజలు పెద్దన్న పాత్ర పోషించాలి అన్న పిలుపుమేరకు బలిజ సేన నాయకులు అహర్నిశలు కష్టపడ్డా రని తెలిపారు. రాష్ట్రంలోని అత్యంత ప్రతిష్టాత్మకమైన నియోజకవర్గం తిరుపతిని గుర్తించి పవన్ కళ్యాణ్ జనసేన పార్టీ తరపున టికెట్ ను కేటాయించడం అదేవిధంగా రైల్వే కోడూరు నియోజకవర్గం అరవ శ్రీధర్ ను గుర్తించి టిక్కెట్టు కేటాయించడం జరిగిందని చెప్పారు ఇక్కడ వైసిపి ఎంతో బలంగా ఉన్నప్పటికీ వారిని ఎదుర్కొని అరాణి శ్రీనివాసులు ను ఆరవ శ్రీధర్ ను , అదేవిధంగా రాయల సీమలోని అన్ని నియోజకవర్గాల ఎన్డీయే కూటమి అభ్యర్థులను గెలిపించుకోవడంలో బలిజ సేన ప్రత్యేక పాత్ర వహించిందని చెప్పారు. అదేవిధంగా జనసేన తిరుపతి ఎన్నికల అబ్జర్వర్ గా వేసిన అతికారి కృష్ణ అహర్నిశలు కష్టపడి అరణి శ్రీనివాసులు అత్యధిక మెజారిటీ సాధించడంలో భాగస్వాము లయ్యారు. రాయలసీమ జిల్లా లకు ముఖ్య కేంద్రం కాబట్టి ప్రపంచ పుణ్యక్షేత్రాలలో ప్రథమ స్థానంలో ఉన్న తిరుపతి లో అనేక మంది వీఐపీలు నివాసం ఉన్నారని , దేశ, విదేశాల నుండి నిత్యం ప్రముఖుల రాక తో ప్రోటో కాల్ సమస్య అధికంగా ఉంటుందని,గత వైసిపి పాలనలో తిరుపతి చుట్టు పక్కల అత్యంత విలువైన ప్రభుత్వ ఆస్తుల దోపిడీ జరిగిందని దాన్ని వెలికి తీయాలన్నా , టిటిడి లో జరిగిన అన్యాయాలను వెలికి తీయా లన్నా ,అరాచక శక్తుల అటలు కట్టించాలన్నా , భవిష్య త్తులో కూటమి కి మంచి అండదండలు కలిగి ఉండాలన్నా తిరుపతి ఎమ్మెల్యే శ్రీనివాసులుకు మంత్రి పదవి ఇవ్వడం సమంజసం అన్నారు. ఈ సమావేశంలో ఉమ్మడి కడప జిల్లా బలిజసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నరసింహస్వామిని దర్శించుకున్న రూపానందరెడ్డి కుటుంబ సభ్యులు

విశాలాంధ్ర – రైల్వేకోడూరు : సార్వత్రిక ఎన్నికల్లో అనూహ్య విజయాన్ని సాధించిన తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కారూపానందరెడ్డి కుటుంబ సభ్యులు, బంధువులు, అభిమానులు, ఎమ్మెల్యే అరవ శ్రీధర్ సమేతంగా శుక్రవారం నెల్లూరు జిల్లా రాపూరు నియోజకవర్గం గోనేపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న పవిత్ర పుణ్యక్షేత్రం అయిన పెంచలకోన శ్రీ పెనుశిల నృసింహస్వామిని భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించి హుండీలో కానుకలు సమర్పించి దర్శించుకున్నారు. రూపానందరెడ్డి కుటుంబ సభ్యులకు ఆలయ అర్చకులు ప్రత్యేక ఆహ్వానం పలికారు.

పుట్టా గెలుపుతో నాయకులు సంబరాలు

అమ్మవారికి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మైదుకూరు నియోజకవర్గ కూటమి అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ గెలుపుకు ప్రజలందరు కృషి చేయడంతో భారీ మెజార్టీతో గెలిపించడం జరిగిందని, అందులో భాగంగానే రేకులకుంట పంచాయతీ టి.రామాపురం గ్రామానికి చెందిన టీడీపీ యువ నాయకులు కానాల మల్లికార్జున రెడ్డి గ్రామస్తులతో కలిసి సంబరాలు చేసుకొని అనంతరం కేక్ కట్ చేశారు. అనంతరం ఆయన వాంపల్లి చెరువు సమీపంలో ఉన్న వెంగమాంబ గుడి వద్ద అమ్మవారికి ప్రత్యేక పూజలు చేపట్టి టెంకాయలు కొట్టి మొక్కు చెల్లించుకున్నారు. ఈ సంధర్భంగా ఆయన ప్రతిపక్షంలో ఉన్నప్పుడే తన సొంత గ్రామానికి సొంత నిధులతో ఎంతో ఖర్చు చేశారని, త్రాగునీటి సమస్యలు, విద్యుత్ లైన్లు ఏర్పాటుచేసి ప్రజల సమస్యలను పరిష్కరించారన్నారు. అందు వల్లనే మండల ప్రజలు పుట్టాకు భారీ మెజార్టీని అందించా రన్నారు. మైదుకూరు నియోజకవర్గంలో బీసీ నాయకునిగా గుర్తించి మంత్రివర్గంలో చోటు కల్పించాలని అమ్మవారికి ప్రత్యే కంగా పూజలు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ప్రవీణ్‌కుమార్ రెడ్డి, శివ, సుబ్బారెడ్డి, కార్యకర్తలు, గ్రామస్థులు, అభిమానులు పాల్గొన్నారు.

మహిళకు రక్తదానం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని స్థానిక జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందు తున్న లక్ష్మమ్మ అనే పేషంట్‌కు రక్తం కావాలని తనను సంప్ర దించగా తాను సుబ్బరాయుడు (సుబ్బు) అనే వ్యక్తితో రక్తదానం చేయించినట్లు ఫ్రెండ్స్ బ్లడ్ డోనార్స్ ఫౌండేషన్ ఫౌండర్ ఎస్.మహమ్మద్ ఉమర్ పేర్కొన్నారు. తమ ఫౌండేషన్ ద్వారా సుబ్బరాయుడు(సుబ్బు) 32వ సారి రక్తదానం చేసినట్లు తెలిపారు. అదేవిధంగా తాను ఫోన్ చేసిన వెంటనే సకాలంలో స్పందించిన రక్తదాత సుబ్బుకు కృతజ్ఞతలు తెలిపా రు. ఆపదలో ఉన్న వారికి యువత సహకారంతో రక్తదానం చేయడమే తన లక్ష్యం అన్నారు. రక్తదాతలు ఇచ్చే రక్తం ఎంతో మంది ప్రాణాలు కాపాడుతుందని, రక్తదానం చేయడం వల్ల ఆరోగ్య మెరుగ్గా ఉంటుందని అన్నారు. ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని ఆయన కోరారు.

ఫార్మసీ విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర -రాజంపేట: స్థానిక అన్నమాచార్య ఫార్మసీ కళాశాలలో ప్రిన్సిపాల్ డి.స్వర్ణలత ఆధ్వర్యంలో శుక్రవారం మెయిన్ స్ప్రింగ్ సిఈఓ మరియు ఎండీ కె.బసప్ప ఫార్మా డీ విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.వక్తగా పాల్గొన్న కే.బసప్ప గారు క్లినికల్ రీసెర్చ్ విభాగంలో క్లినికల్ రీసెర్చ్ కోఆర్డినేటర్ మరియు క్లినికల్ రీసెర్చ్ అసోసియేట్ అను ఉద్యోగాలలో ఎలాంటి సేవలు అందించాలో విద్యార్థులకు తెలిపారు. ఫార్మకో విజిలెన్స్ విభాగం, క్లినికల్ డేటా మేనేజ్మెంట్, సైంటిఫిక్ మరియు మెడికల్ రైటింగ్, హీఓర్ హెల్త్ ఎకనామిక్స్అవుట్ కం రీసెర్చ్ మొదలగు విభాగాలలో ఉద్యోగ అవకాశాలను వివరిస్తూ క్లినికల్ ట్రైల్ మేనేజ్మెంట్, కాంపిటీటివ్ ఇంటలిజెన్స్, డేటా సైన్స్, క్లినికల్ సాస్, వంటి ఉద్యోగాలపై వాటి యొక్క అర్హతలు మరియు పూర్వ అనుభవము గురించి వివరించారు. వీరు ఔషధ పరిశోధనలు మరియు క్లినికల్ డెవలప్మెంట్, రోగితో అనుసంధానమై దుష్ఫలితాలు మరియు సత్ఫలితాలు అందిస్తున్న మందులను మార్కెట్లోకి విడుదల చేసిన తర్వాత ఎలా వినియోగించాలో వివరించారు.ఉద్యోగ సాధనకు నియామకాల్లో రాత పరీక్షలో ఎలాంటి ప్రశ్నలు అడుగుతారో తెలిపి అదే విధంగా మౌఖిక పరీక్షలో విద్యార్థులు ఎలా ప్రదర్శించాలో ఆన్లైన్ పద్ధతి మరియు ఆఫ్లైన్ విధానం రెండిటిపై చక్కగా వివరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్లేస్మెంట్ అండ్ ట్రైనింగ్ బృందం వారు డాక్టర్ ఎం.శిరీష, డాక్టర్ డి.గిరి రాజశేఖర్, డాక్టర్ హంజాబేగ్, డాక్టర్ ఎం.ప్రమోద్ కుమార్, డాక్టర్ మణిదీప్, కళాశాల ఫార్మా డి విద్యార్థులు, ఇతర కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.కళాశాల కార్యదర్శి సి.గంగిరెడ్డి, కోశాధికారి సి.అభిషేక్ రెడ్డి, వైస్ చైర్మన్ సి.ఎల్లారెడ్డి, చైర్మన్ సి.రామచంద్ర రెడ్డి పై అవగాహన సదస్సు కార్యక్రమాన్ని అభినందించినట్లు ప్రిన్సిపాల్ స్వర్ణలత తెలియజేశారు.

దేశం మెచ్చిన నాయకుడు నరేంద్ర మోదీ

విశాలాంధ్ర - రాజంపేట: యావత్తు దేశం మెచ్చిన నాయకుడు నరేంద్ర మోడీ అని రాజంపేట బిజెపి నాయకులు కొనియాడారు. శుక్రవారం ఢిల్లీ లోని పార్లమెంట్ భవన్ సెంట్రల్ హాల్ వద్ద జరిగిన సమావేశంలో ప్రధాని నరేంద్రమోడీని ఎన్ డి ఏ కన్వీనర్ గా ఎన్ను కున్న సందర్భంగా బీజేపీ నాయకులు, కార్యకర్తలు భారీగా చేరుకొని రాజం పేటలోని బీజేపీ పార్టీ కార్యాలయం వద్ద బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ అద్భుతమైన మెజారి టీతో రాష్ట్ర ప్రజలు ఎన్ డి ఏ కూటమికి చిరస్మరణీయ విజయాన్ని ఇచ్చారని కొనియాడారు. గతంలో కంటే బీజేపీకి ఓట్లశాతం బాగ పెరిగిందని అన్నారు. బీజేపీ పార్టీ రాబోయే రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలలో కూడా ఇదే స్పూర్తితో పనిచేసి ఇంకా మెరుగైన ఫలితాలను సాధిస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ యాదవ్, జిల్లా కార్యదర్శులు సమ్మెట నరేంద్ర రాజు, తోట ధీరజ్ కుమార్, అసెంబ్లీ కో కన్వీనర్ ఆరిగే రామ్ ప్రసాద్, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు సునీతా నారాయణవర్మ, పట్టణ అధ్యక్షులు గుణవర్మ, వెంకటేశ్వ రరావు, తోట రామయ్య, నాగేశ్వరరావు, బీజేవైఎం నా యకులు మల్లిఖార్జున రాజు, పెన్నిడి రాజు, తిరుమ లేష్, చిన్న, రాఘవ, హరి, జయరాం పాల్గొన్నారు.

ఎన్టీఆర్ కూడలిలో

విజయోత్సవ సంబరాలు

ఎన్టీఆర్ విగ్రహానికి క్షీరాభిషేకం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : తెలుగు దేశం పార్టీ ఎన్నికల్లో అఖండ విజయం సాధించడంతో కడప నగరంలో ఆ పార్టీ నాయకులు శుక్రవారం ఎన్టీఆర్ కూడలిలో విజయోత్సవ సంబరాలు చేసుకున్నారు. టిడిపి వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు విగ్రహానికి టిడిపి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి, రాష్ట్ర నాయకులు హరి ప్రసాద్, గోవర్ధన్ రెడ్డి క్షీరాభిషేకం నిర్వహించి, పూలమాలలు వేసి ఘన నివాళు లు అర్పించారు. డప్పు మోతలు, పటాసుల శబ్దాలతో ఎన్టీఆర్ కూడలి పండుగ వాతావరణ సంతరించుకుంది. తీపిని పంచిపెట్టి, విజయ ఆనందంలో నాయకులు, కార్యకర్తలు మునిగి తేలారు. ఈ సందర్భంగా బాలిశెట్టి హరిప్రసాద్, గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఎన్టీఆర్ ప్రభంజనం తిరిగి వచ్చిందన్నారు. వైసిపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక పాలనపై ప్రశిస్తే, ఎస్సీ, ఎస్టి కేసులు పెట్టి, అక్రమ అరెస్టులతో జైళ్లకు పంపి భయపెట్టారని అన్నారు. ప్రజాస్వామ్యంలో నియంత పాలనకు తావు ఉండదని, సైకో పాలన అంతానికి ప్రజలు నడుం బిగించి, ఎన్నికల్లో వైసిపిని చావగొట్టి, పాతాళానికి తొక్కేశారని చెప్పారు. కడపలో రెడ్డప్ప గారి మాధవి గెలుపు అభివృద్ధికి మలుపు అన్నారు. టిడిపికి ఓటు వేసి గెలిపించిన ఓటర్లకు పాదాభివందనం అన్నారు.

కంది కుంట వెంకట ప్రసాద్‌కు మంత్రి పదవి ఇవ్వాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: తమ చేనేత కార్మిక వర్గానికి చెందిన కదిరి ఎమ్మెల్యే కంది కుంట వెంకట ప్రసాద్ కు మంత్రి పదవి ఇవ్వాలని తొగట వీర క్షత్రియ సంక్షేమ సంఘం నాయకులు టిడిపి అధినేత, కాబోయే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కోరారు శుక్రవారం నగరంలోని వైఎస్సార్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు రాష్ట్ర వ్యాప్తంగా తమ వర్గానికి చెందిన వారు 30 లక్షల మంది ఉన్నారని తెలిపారు గత 10 సంవత్సరాల కాలంలో ఏ రాజకీయ పార్టీ తమకు ప్రాధాన్యత కల్పించ లేదని చెప్పారు, హిందూ పురంలో బాలకృష్ణ,మంగళ గిరిలో నారా లోకేష్ గెలవడానికి తమ వర్గం ఎంతో కృషి చేసిందని చెప్పారు గంజి కుం ట వెంకట ప్రసాద్ రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచినప్పటికీ మంత్రి పదవి రాక పోవడం బాధాకరమన్నారు రాష్ట్రం లో వ్యవసాయ రంగం తర్వాత చేనేత రంగమే ప్రధానమని టిడిపి ప్రభుత్వం తమ వర్గానికి మేనిఫెస్టో లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు ఈ సమావేశంలో ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శంకర్, టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సుధాకర్, సుబ్రహ్మణ్యం, సెక్రటరీ మురళీ కృష్ణ, ఉపాధ్యక్షుడు వెంకట రమణ, గౌరవాధ్యక్షులు వెంకట స్వామి, బండి క్రిష్ణయ్య, వెంకట సుబ్బయ్య, లక్ష్మీ నారాయణ, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు

మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించండి

ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మదనపల్లి మున్సిపల్ కమిషనర్ వినతి పత్రం

విశాలాంధ్ర-మదనపల్లి: మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు వర్రి సురేష్ కుమార్ మాట్లాడుతూ మదనపల్లి మున్సిపాలిటీలో పారిశుద్ధ్యకార్మికులకు సంబంధించి ఈపీఎఫ్ ఈఎస్ఐ సమస్యలను పరిష్కరించాలని మున్సిపల్ కార్మికులకి ఈపీఎఫ్ సమస్య లో డేట్ అఫ్ బర్త్ కరప్షన్లు నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని మదనపల్లి పట్టణం కు అనుగుణంగా కార్మికుల సంఖ్యను పెంచాలని కరోనా సమయంలో తీసుకున్న కార్మికులని ఔట్సోర్సింగ్ కార్మికులుగా గుర్తించాలని మున్సిపల్ స్కూల్ స్లీపర్లకి పెండింగ్లో ఉన్న వేతనం చెల్లించాలని స్లీపర్లకు సంబంధించి ఈపీఎఫ్ ఈఎస్ఐ పెండింగ్ లో ఉన్న బకాయిని వెంటనే చెల్లించాలని. మదనపల్లి పట్టణం శుభ్రతకు కార్మికులకి కావలసిన పనిముట్లను ఏర్పాటు చేయాలని రిటైర్డ్ అయిన ఔట్సోర్సింగ్ కార్మికులకు స్థానంలో కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని. చనిపోయిన కార్మికుల కుటుంబ సభ్యులకి ఉద్యోగం కల్పించాలని చనిపోయిన కార్మికుల కుటుంబీకులకి ఎక్స్గ్రేషియా పెన్షన్ విధానాన్ని కల్పించాలని కమిషనర్ కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాగరాజు. వాసు. పృథ్వీరాజ్. లోకేష్. ఓబులేసు. నందు. శేఖం పాల్గొన్నారు.

మిట్స్ విద్యార్థులు నేషనల్ ఇన్స్టిట్యూట్లో ఇంటర్ షిప్

విశాలాంధ్ర-మదనపల్లి: మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్ లో నందు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ డేటా సైన్స్ మూడవ సంవత్సరము చదువుతున్న ఎల్. సాహితీ, యెన్. సాయి కుముదిని, జి. తోరణి, పి. పూజిత లు నేషనల్ ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ రూర్కెలాలో 60 రోజుల ఇంటర్న్షిప్ని విజయవంతంగా పూర్తి చేసారు అని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ తెలిపారు. ఈ విద్యార్థులు "గంగా నదిలో కరిగిన ఆక్సిజన్ అంచనా" అనే పేరుతో రియల్ టైమ్ ప్రాజెక్టులో పనిచేశారు అని ఆయన అన్నారు. వీరికి డాక్టర్ ఎన్. కోమల్ కుమార్ గైడ్ గా వ్యవహరించారని ఆయన అన్నారు. ఈ రియల్ టైమ్ ప్రాజెక్ట్ ను విజయవంతగా పూర్తి చేసిన ఈ విద్యార్థులను కళాశాల కరెస్పాండంట్ డాక్టర్ యెన్. విజయ భాస్కర్ చౌదరి మరియు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్, విభాగాధిపతి డాక్టర్ కుసుమ మరియు అధ్యాపకులు అభినందనలు తెలియజేసారు.

9న ఎస్.కే.ఆర్ హాస్పిటల్స్‌లో ఉచిత గుండె వైద్య శిబిరం

విశాలాంధ్ర- పీలేరు: ఈనెల 9న ఆదివారం తమ ఆసుపత్రిలో ఉచిత గుండె వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు పీలేరులోని ప్రముఖ ఆసుపత్రి ఎస్.కే.ఆర్ హాస్పిటల్స్ అధినేత డాక్టర్ ఎస్.కే.ఎం బాషా తెలిపారు.ఇటీవల గుండె జబ్బుతో మరణించిన తన సోదరుడు ఎస్.కె. బాషా జ్ఞాపకార్థం ఈ ఉచిత గుండె వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.మదనపల్లెలోని ప్రముఖ కార్డియాలజిస్ట్ డా. ఎస్.ఆర్.బాషా ఆధ్వర్యంలో జరిగే ఉచిత వైద్య శిబిరంలో రోగులకు బీపీ షుగర్ పరీక్షలు, లిపిడ్ ప్రొఫైల్, బ్లడ్ కౌంట్, ఈసీజీ, ఎకో, ఇది వరకే గుండె జబ్బులు ఉన్నవారికి సలహాలు, సూచనలు చేయనున్నట్లు ఆయన వివరించారు.9వ తేదీన ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు శిబిరం జరుగుతుందని ఆయన తెలిపారు.మరిన్ని వివరాల కొరకు 6305259660 నెంబరును సంప్రదించాలని కోరారు.

చంద్రబాబును కలిసిన పీలేరు ఎమ్మెల్యే కిషోర్

విశాలాంధ్ర-పీలేరు: తెలుగుదేశం పార్టీ ప్రధాన అధినేత జాతీయ అధ్యక్షులు కాబోయే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ను పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి కలసి శుభాకాంక్షలు తెలియజేశారు. పీలేరు నియోజకవర్గం అభివృద్ధిలో చాలా వెనుకబడిందని పీలేరు ప్రత్యేకంగా అభివృద్ధితోపాటు సంక్షేమ ఫలాలు సూపర్ సిక్స్ లో ఉన్న మేనిఫెస్టో ప్రతి ఒక్క అర్హులైన లబ్ధిదారులకు అందజేయుటకు తోడ్పడాలని పీలేరు ఎమ్మెల్యే కిషోర్ ఆంకాక్షించారు.జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో తొలి సారిగా పీలేరు నియోజకవర్గ ఎమ్మెల్లేగా అత్యధిక మెజార్టీతో ఘన విజయం సాధించి, ఉండవల్లిలోని చంద్రబాబు నివాసంలో కిషోర్ కుమార్ రెడ్డి,తనయుడు అమర్ నాద రెడ్డి పుష్ప గుచ్ఛం అందజేసి మర్యాద పూర్వకంగా కలిశారు.అహర్నిశలు కష్టపడి,అలు పెరగని పోరాటం చేస్తూ, కార్యకర్తలు,అభిమానులను దిశానిర్దేశంచేస్తూ, వైకాపా అరాచక శక్తుల్ని,అక్రమాల్ని అడ్డుకొని నియోజక వర్గంలో అద్భుత ఫలితాలు సాధించారని కిషోర్ కుమార్ రెడ్డిని చంద్రబాబు అభినందించారు.కష్ట కాలంలో కార్యకర్తలను కాపాడుకొంటూ, తెలుగుదేశం పార్టీకి అండగా నిలబడి నిజాయితీగా పనిచేసి, పీలేరు నియోజక వర్గంలో పార్టీ పరువు నిలబెట్టిన మీ కష్టం వృధా కాదని భరోసా కల్పించారు.

అడవిలో ప్రేమ జంట ఆత్మహత్యాయత్నం

విశాలాంధ్ర-మదనపల్లి: తంబళ్లపల్లె నియోజకవర్గం లోని మొలకలచెరువు మండలం, దేవల చెరువుకు చెందిన (25) ఏళ్ళ యువకుడు పురుగు గ్రామానికి చెందిన 17 ఏళ్ల యువతితో ప్రేమ వ్యవహారం కొనసాగిస్తున్నాడు. ఇంతలో కుటుంబంలో విషయం తెలిసిందనో లేక ఇద్దరి గొడవలో తెలియదు గానీ బత్తలాపురం అడవికి వెళ్లి పురుగుమందు తాగి చెట్లపొదల్లో ఉండగా శుక్రవారం సాయంత్రం పశువుల కాపర్లు గుర్తించారు. వెంటనే మొలకలచెరువు పోలీసులకు సమాచారం ఫోన్ ద్వారా చేరవేయడంతో ఎస్సై తిప్పేస్వామి అప్రమత్తమై వెంటనే బత్తల పురం అడవిలోని ఘటన స్థలం వద్దకు చేరుకున్నాడు. పురుగుమందు తాగిన ప్రేమ జంటను గుర్తించి ఇద్దరినీ తన పోలీసు వాహనంలో తీసుకుని హుటాహుటిన మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తీసుకు వచ్చాడు. ఆస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు ఇద్దరికీ మెరుగైన వైద్య చికిత్సలు అందించడంతో ప్రాణాపాయంతప్పి ఆప్రేమ జంట కోలుకుంటుఉంది. ఘటనపై మొలకలచెరువు ఎస్ఐ కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

విద్యుత్తు లైను ఏర్పాటు చేయాలి

సిపిఐ,గిరిజన సంఘం, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు

విశాలాంధ్ర- మదనపల్లి: మండలం చిన్న తిప్పసముద్రం గ్రామం చెంచులక్ష్మి యానాది కాలనీలో నివసిస్తున్న యానాదులు 50 కుటుంబాల వారికి గత 20 సంవత్సరాలుగా వీధులకు విద్యుత్తు లైను విద్యుత్తు పోలు లేక తమ సొంతంగా వైర్లనున్న ఏర్పాటు చేసుకొని ఇండ్లకు ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ కింద మీటర్ల అమర్చుకొని ఉంటున్న గిరి పుత్రులకు వీధి దీపాలు లేక చుట్టుపక్కల వ్యవసాయ పొలాలు ఉండడం వలన పిచ్చి మొక్కలు ముల్లకంపలతో విష సర్పాలు ఫైర్ విహారం చేస్తున్నాయని గతంలో గాలి వానలకు వైర్లు కిందికి రావడం వల్ల చాలా ప్రమాదాలు జరిగినాయి అని వీటి నుండి మాకు రక్షణ కల్పించాలని నేడు స్థానిక మదనపల్లి రూరల్ విద్యుత్తు డి ఈ గారికి తమ సమస్యల వినత పత్రాన్ని సమర్పించి తమ సమస్యలు పరిష్కరించాలని మీటర్లు లేనటువంటి నిరుపేదలకు ఎస్టీలకు 200 యూనిట్లు ఉచిత కరెంటు ఏర్పాటు చేయాలని చదువు సంధ్య లేనటువంటి అటవీ సంపద మీద ఆధారపడి జీవిస్తున్న గిరిపుత్రులకు ఆదుకోవాలని విద్యుత్ సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలని తదితర సమస్యలు డిఈ గారి దృష్టికి తీసుకెళ్లగానే సానుకూలంగా స్పందించి ఎస్టీల సమస్యలు పరిష్కరిస్తానని విద్యుత్తు లైన్ ఏర్పాటు చేసి యానాదులకు ఎస్టీలకు కరెంట్ సౌకర్యం కల్పిస్తామని వారు హామీ ఇవ్వడం జరిగింది వారికి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మదనపల్లి నియోజకవర్గ ఇన్చార్జి తోపు కృష్ణప్ప ఆంధ్ర ప్రదేశ్ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుక్కే విశ్వనాథ నాయక్ ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం సాంబశివ ఏఐటియుసి మదనపల్లి పట్టణ కార్యదర్శి తిరుమల వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కే సిద్దయ్య బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు మురళి తదితరులు వినతి పత్రం ఇవ్వడం జరిగినది

ప్రజా తీర్పును గౌరవిస్తున్నాం:రాచమల్లు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావే శంలో రాచమల్లు మాట్లాడుతూ రాజకీయాలలో గెలుపోటములు సర్వసాధారణమని అందుకు తాను ఓటర్లను నిందించనని తన సమీప ప్రత్యర్థి ఎన్డీఏ కూటమి అభ్యర్థి నంద్యాల వరదరాజుల రెడ్డి గెలుపును శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నికల నేపథ్యంలో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ప్రజలకు చేసిన హామీలు అన్ని నెరవేర్చాలని కోరుకుంటున్నట్లు అన్నారు. రానున్న ఐదు సంవత్సరాలలో టీడీపీ చేయబోయే అభివృద్ధి కార్యక్రమాలకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందిస్తానని అన్నారు. ఈ సమావేశంలో వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, 4వ వార్డు కౌన్సిలర్ వరికూటి ఓబుల్‌రెడ్డి, సానపురెడ్డి ప్రతాప్‌రెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ మార్తల ఓబుల్‌రెడ్డి పాల్గొన్నారు.

సబ్సిడీతో జనుములు పంపిణీకి సిద్ధం

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల పరిధిలోని 11పంచాయతీలకు 14సచివాలయం పరిధిలో ఉన్న రైతుభరోసా కేంద్రాలకు రైతుల కొరకు సబ్సిడీతో జనుములను పంపిణి చేసేందుకు సిద్ధం చేసినట్లు మండల వ్యవసాయ అధికారి ప్రవీణ్‌కుమార్ తెలిపారు. ప్రభుత్వం సబ్సిడీతో రైతులకు 10కేజీలు ధర 8800 అని, సబ్సిడీతో 4400 చెల్లించి కావాల్సిన రైతులు రైతుభరోసా కేంద్రాల వద్ద తీసుకోవచ్చని అన్నారు. ప్రస్తుతం మండలానికి 210క్వింటాల్లు వచ్చాయని ఇంకా ప్రభుత్వం నుండి సబ్సిడీతో వచ్చే విత్తనాలు ఉన్నాయని సీజన్‌లో కూడ విత్తనాలు అందుబాటులో ఉంచామని అన్నారు.

తెలుగుదేశం పార్టీ నాయకులకు ఘన సన్మానాలు

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులకు మండల డ్రైవర్స్ అసోసియేషన్స్ సభ్యులు ఘన సన్మానాన్ని చేపట్టారు. తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు చెన్నుపల్లె సబ్బారెడ్డి, సీనియర్ నాయకులు పోలిరెడ్డి, శ్రీయపురెడ్డి శ్రీనివాసరెడ్డిలకు సన్మానం చేపట్టారు. ఈ సంధర్భంగా డ్రైవర్స్ అసోసియేషన్ వారు మాట్లాడుతూ టీడీపీ మైదుకూరు కూటమి అభ్యర్థి పుట్టా సుధాకర్ మైదుకూరు ఎమ్మెల్యేగా గెలుపొందడంతో హర్శనీయం వ్యక్తం చేయడం జరిగిందని, ఆయన గెలుపుకు బ్రహ్మంగారి మఠం టీడీపీ నాయకులు ఎనలేని కృషి చేశారని అందులో భాగంగానే వారికి సన్మానం చేయడం జరిగిందన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు పుట్టాకు మంత్రి పదవి ఇవ్వాలని బ్రహ్మంగారిని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు ప్రకాష్, గురుమూర్తి, భాస్కర్‌రెడ్డి, నరహరి, పోలయ్య, రఘురామయ్య తదితరులు పాల్గొన్నారు.

In the Court of Pri. Senior Civil Judge, Kadapa.

O.S.No. 7/2024.

1). వంకదారి రామక్రిష్ణ, S/o. సీతారామయ్య, 47 సం॥రాలు. డోర్ నెం. 7/531-2, యన్.జి.వో. కాలనీ, కడప.

2). నారాయణ నరసింహరాజ S/o. నరసయ్య వయస్సు 65సం॥రాలు, డోర్ రోం, 17/174 మండీ బజార్, కడప.

-వాదులు

1). వండ్ల కుంట బాలిశెట్టి S/o. బాలరాచయ్య, వయస్సు 65సం॥రాలు

2).వండ్లకుంటస్వర్ణలత W/o. బాలిశెట్టి వయస్సు 60సం॥లు డోర్ నెం. 12/244, పొట్టి శ్రీరాములు వీధి, కడప

-ప్రతివాదులు

ప్రకటన

ఇందుమూలంగా తెలియజేయడం ఏమనగా వాదులు, ప్రతివాదులపైన దావా దాఖలు చేసియున్నారు. సదరు దావా రాజశ్రీ హైకోర్టునందు 10-07-2024న వాయిదా వున్నది. కావున ప్రతివాదులు అయిన మీరు సదరు కోర్టునందు 10-07-2024న ఉదయం 10.30గం॥లకు హాజరు అయి ఏమైనా అభ్యంతరములు వున్న తెలుపుకోవలసినది లేని ఎడల మీకు పరోక్షముగా తీర్మానించబడును అని తెలియజేయడం అయినది.

కె. మస్తానయ్య,
వాదుల తరుపున వకీలు

రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన జగన్

- అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూములు, వక్ఫ్ ఆస్తులు వెలికి తీస్తాం
- పదేళ్ల ఎమ్మెల్యే అంజాద్ బాషా అరాచకం చేశారు
- భూ కబ్జాదారులు, గంజాయి ముఠా, గూండాలు జిల్లా విడిచి వెళ్లాలి

:టిడిపి రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యుడు, జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : రాష్ట్రాన్ని, కడప జిల్లాను జగన్ ఉద్ధరిస్తారని 2019లో ప్రజలు అధికారం ఇస్తే, రాష్ట్రాన్ని, కడప జిల్లాను జగన్, ఆ పార్టీ ఎమ్మెల్యేలు సర్వనాశనం చేశారని టిడిపి రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యుడు, కడప జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ద్వారకా నగర్ లోని ఆయన నివాసంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఐదేళ్ల పాలనలో ప్రజా సమస్యలు పరిష్కరించకపోగా వైసిపి పాలనలో ప్రభుత్వ భూములు, వక్ఫ్ బోర్డ్ ఆస్తులు అన్యాక్రాంతమయ్యాయని, వాటిని వెలికి తీసి కబ్జా రాయుళ్ల తాట తీస్తామని ఆయన హెచ్చరించారు. రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా అంజద్ భాష అరాచకం చేశారే తప్ప, అభివృద్ధి గురించి ఏమాత్రం పట్టించుకోలేదని విమర్శించారు. 2 వేల 3 వందల కోట్ల అభివృద్ధి నిధులకు జీవో చూపమని పదేపదే అడిగిన ఉలుకు పలుకు లేదన్నారు. భూ కబ్జాదారులు, గంజాయి మాఫియా, గూండాలు, రౌడీలు జిల్లా విడిచి వెళ్లాల్సిందిగా ఖబర్దార్ అన్నారు. ఇచ్చిన హామీలు జగన్ నెరవేర్చలేదని, నీటిపారుదల ప్రాజెక్టులపై నిర్లక్ష్యం చేశారని, నవగ్రహాల పేరుతో ప్రజలను నవ మోసాలు చేశారని మండిపడ్డారు. అరాచకాలపై ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపుతారా అని నిలదీశారు. ప్రజాభిమానం కోల్పోయి జరిగిన ఎన్నికల్లో 11 స్థానాలు ఇచ్చి జగన్ కు ప్రజలు పంగనామాలు పెట్టారన్నారు. పోలీస్ స్టేషన్లోనే ఎమ్మెల్యే తమ్ముడు దుర్భాషలాడారని, మా ఇంటికి వచ్చి కొడతా అని, కొవ్వు పట్టి మాట్లాడితే ప్రజలు ఇలాగే బుద్ధి చెబుతారని, ఓటమిని గుర్తు చేశారు. ప్రజలు సమస్యల పరిష్కారానికి నేరుగా తమను కలవచ్చని చెప్పారు. కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి మాట్లాడుతూ ప్రచారంలో భాగంగా ప్రతి ఇంటి గడప తాను తొక్కేసని, ప్రతి వీధి సమస్య ప్రత్యక్షంగా చూసానని అన్నారు. కడప నగరాన్ని సమస్యలు లేని నగరంగా సుందరంగా తీర్చి దిద్దుతానని, రవీంద్ర నగర్ బుగ్గ వంక పై బ్రిడ్జిని త్వరలో నిర్మిస్తానని చెప్పారు. నగరంలో క్రైమ్ తగ్గించే విధంగా అన్నిచోట్ల సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని, అవసరమైతే దాతల నుండి సహాయం స్వీకరిస్తామన్నారు. తనను ఎంతో ఆదరించి ఓట్లు వేసిన ఓటర్లకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు

ముగిసిన సమ్మర్ క్యాంప్

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని ప్రథమ శ్రేణి పుట్టపర్తి నారాయణాచార్యుల శాఖ గ్రంథాలయం రామేశ్వరం బాల బాలి కల గ్రంథాలయాల ఆధ్వర్యంలో శు క్రవారం నిర్వహించిన సమ్మర్ క్యాంప్ ముగింపు సమావేశానికి మండల విద్యాశాఖాధి కారి సావిత్రమ్మ, రాయలసీమ యూనివర్సిటీ లైబ్రే రియన్ ఎం.గంగాధర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులతో మాట్లా డుతూ వారు చదువు తున్న స్కూల్ లైబ్రరీల ను సద్వినియోగం చేసుకోవాలని, ప్రతి సంవ త్సరం గ్రంథాల యాల్లో జరిగే సమ్మర్ క్యాంప్‌లను సద్వినియో గం చేసుకోవాలన్నా రు. గ్రంథాలయాల్లో ఉన్న మంచి కథలు, జనరల్ నాలెడ్జ్,పద్యాలు వంటి పుస్తకాలు చదివి విజ్ఞానవంతులు కావాలన్నారు. అనం తరం సమ్మర్ క్యాంప్‌లో వివిధ పోటీలలో పాల్గొని విజేతలైన విద్యార్థు లకు సర్టిఫికెట్లు, బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధి కారిణి తిరుపతమ్మ, రామేశ్వరం గ్రంథాలయ రికార్డు అసిస్టెంట్ ఇబ్రహీం సాహెబ్, అధ్యాప కులు చాడా మునిశేఖర్‌రెడ్డి, పవన్ కళ్యాణ్, ఆర్‌టీపీపీ డీఈఈ ప్రభాకర్‌రెడ్డి, రీసర్చ్ పర్స న్లు వెంకటకొండయ్య, నిర్మలజ్యోతి, గ్రంథా లయ హెల్పర్ నాగలక్ష్మి, పాల్గొన్నారు.

పలువురు కార్పొరేషన్ డైరెక్టర్ల రాజీనామా

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: రాష్ట్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఓటమి చెందడంతో ప్రొద్దుటూరు పరిధిలోని పలువురు రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్లు రాజీనామా చేశారు. రాష్ట్ర అటవీశాఖ డైరెక్టర్ సానపురెడ్డి ప్రతాప్‌రెడ్డి, సగర కార్పొరేషన్ డైరెక్టర్ ఉప్పర మురళీ, కృష్ణబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ తుపాకుల వెంకటరమణ, దేవాంగ కార్పొరేషన్ డైరెక్టర్ నాగలక్ష్మి నరసింహారావు, తొగటవీర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ చౌడం రవి, అరె కటిక కార్పొరేషన్ డైరెక్టర్ ఉమామహేశ్వరి, నాటకకళా అకాడమీ కార్పొరేషన్ డైరెక్టర్ బండారు నాగలక్ష్మి సూర్యనారాయణలు తన పదవులకు రాజీనామా చేశారు. ఈ సందర్భంగా వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీలకు పెద్దపీట వేస్తూ 56బీసీ కుల కార్పొరేషన్లను ఏర్పాటుచేసి బీసీలకు రాజ్యాధికారం కల్పించిన ఘనత జగన్‌మోహన్ రెడ్డికే దక్కిందన్నారు. ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తున్నామన్నారు.

కరుణించిన రుతుపవనాలు

(మొదటి పేజీ తరువాయి) పరికరాలు కూడా సిద్ధం చేసుకున్నారు. ఖరీఫ్ సీజన్లో రైతులు వేరుసెనగను ప్రధాన పంటగా భావించేవారు. విపరీతమైన ఖర్చు రావడంతో లాభం లేదనుకున్న రైతులు వేరుశనగ సాగుకు స్వస్తి పలుకుతున్నారు. ఏదో 10 శాతం మంది రైతులు మాత్రమే వేరుశనగ సాగు పట్లమొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. వేరుశనగకు ప్రత్యామ్నా యంగా పత్తిసాగుపై రైతుల దృష్టి సారించారు.. ఆ మేరకు పత్తి పంట సాగించారు. ప్రభు త్వం కూడా వేరుశనగ సాగు చేసే రైతులకు40 సబ్సిడీతో రాయితీ విత్తన కాయలను అందజేస్తోంది. కానీ రైతులు మాత్రం 70 నుంచి 80శాతం మంది రైతులు ప్రత్యామ్నా య పంటలు వైపే మొగ్గు చూపుతున్నారు. ఏది ఏమైనా సర్వం ఎదురొడ్డి ఖరీఫ్ లో అడుగుడుతున్న రైతన్నకు ప్రకృతి అనుకూలించాలని ఆశిద్దాం.

మేడా బ్యానర్లు దేనికి సంకేతం.!

(మొదటి పేజీ తరువాయి) జనసేన పార్టీ నుండి టికెట్ ఆశిస్తున్నట్లు ఆయన పేరు తెర మీదకు వచ్చింది. టిడిపి, బిజెపి, జనసేన కుటుంబంలో భాగంగా రాజంపేట అసెంబ్లీ టికెట్ కోసం మాజీ ఎమ్మెల్సీ, నియోజకవర్గ ఇన్చార్జ్ బత్యాల చెంగల్ రాయుడు, రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు ఇరువురు హోరాహోరీగా ప్రయత్నించారు. చివరికి టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు రాయచోటికి చెందిన మాజీ ఎమ్మెల్యే, మాజీ ఎంపీ సుగవాసి పాలకొండ్రాయుడు తనయుడు సుగవాసి బాలసుబ్రమణ్యం పేరును ఖరారు చేశారు. స్థానికంగా ఉన్నటువంటి నేతలకు టికెట్ ఇవ్వకుండా రాయచోటి కి చెందిన సుగవాసికి అవకాశం ఇవ్వడంతో చాలావరకు అసమ్మతి నెలకొంది. అయినప్పటికీ కూటమిలో ఉన్నటువంటి క్యాడర్ సుగువాసి గెలుపు కోసం అహర్నిశలు శ్రమించి పనిచేసినప్పటికీ ఫలితం శూన్యం. ఈ నేపథ్యంలోనే మేడా మల్లికార్జున రెడ్డి తన అనుచరులకు టిడిపికి సపోర్ట్ చేయాలని సూచించడంతో వైసీపీ నుండి భారీగా వలసలు మొదలైన సంగతి తెలిసిందే. ఈనెల నాలుగో తేదీన వెలువడిన సార్వత్రిక ఎన్నికల ఫలితాలలో రాష్ట్రవ్యాప్తంగా కూటమి ప్రభంజనం సృష్టించింది. నూతనంగా ఏర్పడుతున్న కూటమి ప్రభుత్వానికి శుభాకాంక్షలు తెలుపుతూ రాజంపేట పట్టణంలో మేడా మల్లికార్జున రెడ్డి బ్యానర్లు వెలిశాయి. దీంతో చాలామంది ప్రజలు మేడా బ్యానర్లను చూసి ఆశ్చర్యానికి గురవుతున్నారు. 2014 ఎన్నికల్లో రాజంపేట టిడిపి తరపున పోటీ చేసి ఎమ్మెల్యేగా ఎన్నికై ఐదు సంవత్సరాలు పదవి అనుభవించి, చంద్రబాబు నాయకత్వంలో రాజంపేట నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేశారు. 2019లో రాష్ట్రమంతా వైసిపి గాలివీయడంతో తెలుగుదేశం పార్టీని గంజాయి వనంతో పోల్చుతూ వైసిపి లోకి వెళ్లి ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలుపొందారు. వైసీపీలో ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ప్రతిపక్ష పార్టీ అధినేత చంద్రబాబు నాయుడును, నారా లోకేష్ పై ఎన్నోసార్లు విమర్శలు చేశారు. చివరికి వైసిపికి దూరమై టిడిపి అధికారంలోకి రావడంతో మేడా చూపు గంజాయి వనం వైపు చూస్తున్నారని ప్రజలు విమర్శలు వ్యక్తం చేస్తున్నారు. ఇటువంటి తరుణంలో రాజంపేట మాజీ ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి చూపు ఎటువైపు అంటూ నియోజకవర్గ ప్రజలు సామాజిక మాధ్యమాలలో బ్యానర్ లన చూసి విమర్శలు వ్యక్తం చేస్తున్నారు.



ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి

(మొదటి పేజీ తరువాయి) వెంటనే చెల్లించాలని, హెల్త్ కార్డులను పూర్తిస్థాయి లో వినియోగంలోకి తీసుకురావా లని, సిపిఎస్ రద్దు దిశగా ఈ ప్రభుత్వం చొరవ చూపాలన్నారు. 12వ వేతన సవరణ సంఘం అమలుకు ఈ ప్రభుత్వం చెరువు చూపి ఉద్యోగులతో చర్చలు జరపాలన్నారు. ఈలోగా మధ్యంతర భృతిని ప్రకటించాల న్నారు. ఎస్టీయూఅన్నమయ్య జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అంకం. శివారెడ్డి, పోకల మధుసూదన, రాష్ట్ర ఉపాధ్యాయుని సంపాదకులు గాజుల నాగేశ్వర రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సుబ్రహ్మణ్యం రాజు, ఆదినారాయణ రెడ్డి, కడియాల మురళి, మహేశ్వర్ రెడ్డి, రాజారెడ్డి, వై. రవీంద్రారెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి,జనార్ధన్ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి,భాస్కర్ రెడ్డి, రామకృష్ణ, ఆర్ వి రమణ, మున్వర్ భాష, గోపికృష్ణ, వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

..రాజీనామా

(మొదటి పేజీ తరువాయి) సార్వత్రిక ఎన్నికల్లో రాజంపేట అసెంబ్లీ నుంచి వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించారు. అయితే జడ్పీ చైర్మన్ పదవి, ఎమ్మెల్యే పదవి రెండు ఉండకూడదు కాబట్టి ఏదో ఒకదా నికి రాజీనామా చేయాలి. ఈ నేపథ్యంలో ఆయన ఎమ్మెల్యే పదవిలో కొనసాగాలని నిర్ణయించుకొని శుక్రవారం జడ్పీ చైర్మన్ పదవికి రాజీనామా చేశారు. అయితే ఆకేపా టికి జడ్పీ చైర్మన్ పదవి ఇంకా మూడు సంవత్సరాలు పాటు ఉంది అయినప్పటికీ ఎమ్మెల్యే పదవి ముఖ్యం కాబట్టి జడ్పీ చైర్మన్ పదవికి రాజీనామా చేశారు. తన రాజీనామా పత్రాన్ని వైఎస్ఆర్ జిల్లా కలెక్టర్ విజయరామరాజుకు అందజేశారు.

కూటమి విజయం చారిత్రాత్మకం

ఏపియన్జిజివో నాయకులు

విశాలాంధ్ర -కడప : సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో తెలుగు దేశం, జనసేన, బి జె పి కూటమి అభ్యర్థులు ఘనవిజయం సాధించినందులకు మరియు నూతన ముఖ్యమంత్రిగా కాబో తున్న నారా చంద్రబాబు నాయుడికి వైస్సార్ కడప జిల్లా ఏ పి యన్ జి జి వో జిల్లా అధ్యక్షులు బి శ్రీనివాసులు, రాష్ట్ర సహా అధ్యక్షులు వి దస్తగిరి రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు వై. ప్రసాద్ యాదవ్ జిల్లా కార్య వర్గం శుభాకాంక్షలు తెలి యజేసారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బి శ్రీనివాసు లు మాట్లాడుతూ నూతన ప్రభుత్వం కు మా ఉద్యోగులు అందరూ అన్ని విధాలా పూర్తి సహాయ సహకారం అందించి ప్రభుత్వం కు మంచి పేరు తేవడానికి కృషిచేస్తమన్నారు. మా రాష్ట్ర అధ్యక్షులు కె. వి శివారెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి ఎచ్ పురుషోత్తం నాయుడు ఆధ్వర్యంలో రాష్ట్ర యన్.జి.జి.వో నాయకులు ప్రభుత్వ పథకాలను విజయ వంతం చేస్తాం. ఉద్యోగులకు రావలసిన డిమాండ్స్ ప్రతి నెల ఫస్ట్ నా జీతాలు,సిపియస్ రద్దు,డిఎ అరియర్స్ , సరం డర్ లీవ్స్ ,12 పి ఆర్ సి అములు వంటి ప్రధాన డిమాండ్స్ నూతన ప్రభుత్వం ఇస్తుంది అని ఆశిస్తున్నాము. ఈకార్యక్ర మం లో జిల్లా నాయకులు టి. తిమ్మారెడ్డి, నిత్య పూజాయ్య, టి శ్రీనివాసులు బ్రాహ్మండరెడ్డి, రాజశేఖర్, బాలపుల్లయ్య, పోలిరెడ్డి, సిటీ నాయకులు సైలేశ్వేర్ రెడ్డి, నాగార్జున, పద్మనాబం,నల్గొత్రగ్గతి సంఘము జిల్లా అధ్యక్షులు కాటమయ్య యన్ జి జి వో నాయకులు, పాలొగొన్నారు.

లోకేష్‌ను కలిసిన కమలాపురం ఎమ్మెల్యే

విశాలాంధ్ర-యర్రగుంట్ల : విజయవాడలోని ఉండవల్లిలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంగళగిరి ఎమ్మెల్యే నారా లోకేష్‌ను కమలాపురం ఎమ్మెల్యే పుత్తా చైతన్యరెడ్డి, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసింహారెడ్డి మర్యాద పూర్వకంగా కలుసుకొని శుభాకాంక్షలు తెలిపారు. అనంత రం వీరు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిని కూడా కలిశారు. వీరిని చంద్రబాబు అభినందించి పలు అంశాలపై చర్చించారు. వీరి వెంట నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులు ఉన్నారు.

జిల్లా మైనార్టీ నాయకులకు శుభాకాంక్షలు తెలిపిన పాపిలి శ్రీకాంత్

విశాలాంధ్ర - కమలాపురం : స్థానిక రైల్వే గేట్ సమీపం లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జిల్లా మైనార్టీ నాయకులకు టిడిపి 17వ వార్డు ఇంచార్జ్ పాపిలి శ్రీకాంత్ శు భాకాంక్షలు తెలిపారు. కమలాపురంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి జిల్లాలో గెలిచిన టిడిపి అభ్యర్థులందరి కంటే ఎక్కువ మెజార్టీ సాధించిన కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి గెలుపుకు కృషిచేసిన జిల్లా మైనార్టీ నాయకులు ఖాదరబాషాకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

నిబంధనలు పాటించని పాఠశాలలపై

చర్యలు తీసుకోవాలి: ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర-కడప రూరల్ : శుక్రవారం కడప నగరం లోని శ్రీ చైతన్య విద్యా సంస్థ ముందు అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్య దర్శి గుజ్జుల వలరాజు మాట్లాడుతూ జీవో నెంబర్ 1,42 ప్రతి పాఠశాల లో అమలుకు చర్యలు చేపట్టాలన్నారు. విద్య పేరుతో కోట్ల వ్యాపారం చేస్తున్న కార్పొరేట్ విద్యా సంస్థలు విద్య హక్కు చట్టానికి తూట్లు పొడుస్తూ ప్రైవేట్ కార్పొరేట్ కాసులకు విద్యాశాఖ అధికారులు అమ్ముడుపోతు విద్యార్థుల తల్లిదం డ్రులను మోసం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యను వ్యాపారం చేసిన ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు అనుమతి లేకుండా అక్రమ అడ్మిషన్ చేస్తున్న యాజమా న్యాలకి అమ్ముడుపో యిన విద్యాశాఖ అధికారులు ప్రభుత్వ నిబంధనలను తుంగలోకి తొక్కిన కార్పొరేట్ విద్యాసంస్థలు పాఠశాల పేరుతో ముద్రించిన పాఠ్యపుస్తకాల అమ్మకానికి పెట్టిన ప్రైవేట్ కార్పొరేట్ యాజమాన్యం పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ఉన్నత విద్యను దూరం చేస్తున్న కార్పొరేట్ యాజమా న్యం విద్యా సంవత్సరం ప్రారంభం కాకమునుపే అడ్మిషన్స్ ఫుల్ అయ్యాయని చెప్పడం విడురం అన్నారు. ఫీజు నియంత్రణ చేయడంలో విద్యాశాఖ అధికారులు విఫ లం అయిందన్నారు. ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు ఫీజులు పెంచాలంటే డిస్టిక్ ఫీ రెగ్యులేషన్ కమిటీ అనుమతి తీసుకోవాలని ఇష్టానుసారంగా 5000 నుండి 2 లక్షల వరకు ఫీజులు వసూలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.యూనిఫామ్స్, బుక్స్, ఇతర మెటీరియల్స్ విద్యా సంస్థలోనే అమ్మకానికి పెట్టిన పట్టీ పట్టనట్లు వ్యవహరిస్తున్న విద్యాశాఖ అధికారులు వివరిస్తు న్నారని మండిపడ్డారు. వెంటనే విద్యాధికారులు ప్రభుత్వ నిబంధనలు పాటించని పాఠశాలలపై చర్యలు తీసుకోవాల ని లేకపోతే దశలవారి పోరాటాలను రూపొంది స్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర కార్యదర్శి కే శివశంకర్, నగర ఉపాధ్యక్షుడు అకిరానంద్, నగర నాయకులు, అశోక్, నిఖిల్, లోకాభిరామ్, శివ, మస్తాన్, పాల్గొన్నారు.

కడప జెడ్పీ ఛైర్మన్ పదవికి ఆకేపాటి రాజీనామా

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : తాజాగా జరిగిన సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో.. రాజంపేట ఎమ్మెల్యేగా గెలుపొందిన ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి.. తన జెడ్పి చైర్మన్ పదవికి రాజీనామా చేశారు. ఇప్పటి వరకు కడప ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ గా పని చేసిన ఆకేపాటి అమరనాథరెడ్డి.. రాజంపేట ఎమ్మెల్యేగా గెలుపొందిన నేపథ్యంలో శు క్రవారం వైఎస్ఆర్ జిల్లా కలెక్టర్ వి. విజయరామరాజును కలిసి తన రాజీనామా పత్రాన్ని సమర్పించారు.

విజయవంతమైన గ్రంథాలయ వేసవినోదం

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : కడప జిల్లా గ్రంధాలయ సంస్థ సెక్రె టరీ అమీరుద్దీన్ ఆధ్వ ర్యంలో జిల్లా కేంద్ర గ్రంథా లయం కొండా యపల్లె నందు నిర్వహి స్తున్న వేసవినోద కార్య క్రమం ముగింపు సమా వేశం ఈరోజు గ్రంధాల య సంస్థకొండాయపల్లె నందు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి గ్రంధాలయ సంస్థ సెక్రటరీ అమీరుద్దీన్ అధ్యక్షతన నిర్వహించగా జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ మెంబర్ ఎడి దేవదత్తం హాజరయ్యారు. జన విజ్ఞాన వేదిక జిల్లా ఆర్థిక కార్యదర్శి మరియు మెజిషియన్ అయినటు వంటి సమీర్ భాషా గారు కర్పూరం చేతిలో వెలిగించుకొని ఆ మంటలను నోటిలో వేసుకొని పిల్లలను, పెద్దలను ఆశ్చర్య చకితులను చేశారు.అమీరుద్దీన్ గారు మాట్లాడుతూ ఈ సమ్మర్ క్యాంపు విజయవంతానికి రిసోర్స్ పర్సన్స్, జన విజ్ఞాన వేదిక నాయకులు, గ్రంధాలయ అధికారులు సిబ్బంది చాలా కృషి చేశారని అదేవిధంగా పిల్లలు ప్రతిరోజు హాజరై క్యాంపు యొక్క ఉద్దేశాన్ని నెరవేర్చారని, ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా సమ్మర్ క్యాంపు యొక్క ప్రాధాన్యతను గురించి వివరించారు. దేవదత్తం గారు మాట్లాడుతూ ఈ యొక్క సమ్మర్ క్యాంపుకు హాజరైనటువంటి విద్యార్థులు ఉత్తములని తెలియజేశారు, ఎందుకనగా ఎంతో మంది విద్యార్థులు ,టీవీల ముందర, కంప్యూటర్లు, ల్యాబ్ ట్యాప్స్, సెల్ ఫోన్ల ద్వారా కాలాన్ని వృథా చేస్తున్నారని దానివలన పిల్లల ఆరోగ్యం పాడవు తుందని ,చిన్న వయసులోనే కంటి అద్దాలు వాడవలసిన పరిస్థితి వస్తుందని, అదేవిధంగా చిన్న వయసులోనే మాన సిక వికలాంగులు గా తయారవు తున్నారని ఇలాంటి రుగ్మత నుండి విద్యార్థులు బయటప డాలని తెలియజేశారు, అందు వలన ఈ క్యాంపుకు వచ్చిన విద్యార్థులు చాలా ఉత్తములని, ఈ క్యాంపు ద్వారా తమ సమయాన్ని వినియోగించుకొని డ్రాయింగ్ ఓరిగామి ,మ్యాజిక్, పాటలు, నీతికథలు, ఇంగ్లీష్ గ్రామర్, ఇంగ్లీష్ పదజాలం, సైంటిఫిక్ టెంపర్ ,ఇలా అనేక అంశాల మీద ప్రావీణ్యత సంపాదించారని తెలియజేశారు. కొద్దిసేపు విద్యా ర్థులు ఈ క్యాంపు లో తమ అనుభవాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక సాంస్కృతి విభాగం రంగనాయకులు వందనాలు వందనాలు వందనాలు అండి అనే పాట ద్వారా సిద్ధాంతం చెప్పిన కోపర్నికస్ తెలుసు కోకుండా గెలీలియో తదితర శాస్త్రవేత్తల గురించి పాట రూపంలో పిల్లలకు తెలియజేశారు. మరో జనవిజ్ఞాన వేదిక నాయకులు సుబ్రహ్మణ్యం గణితం యొక్క ప్రాధాన్యత వాటి గురించి పిల్లలతో ముచ్చటించారు. ఈ సమ్మర్ క్యాంపు లో ప్రతి కనపరచిన విద్యార్థిని విద్యార్థులకు , ఉచితంగా లైబ్రరీలో సభ్యత్వం తో పాటు బహుమతులు, సర్టిఫికెట్స్ ను అతిథుల తో అందించడం జరిగింది.అనంతరం విద్యార్థుల తో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక కార్యకర్త మరియు డ్రాయింగ్ టీచర్ అయినటువంటి శ్రీనివాసులు గ్రంథాలయ అధికారులు పవన్ కుమార్, బాబ్జి ,జేమ్స్, సురేష్ ,సుబ్రమ ణ్యం, రాంప్రతాప్ , సుబ్బమ్మ మరియు గ్రంథాలయ సిబ్బంది పాల్గొని ఈ సమావేశాన్ని విజయవంతం చేశారు.

తిరుమలకు పాదయాత్ర

విశాలాంధ్ర-చెన్నూరు : కమలాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మె ల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి విజయం వరిస్తే కాలినడకన తిరుమలకు వస్తానని ముక్కుకున్న చెన్నూరు తెలుగు దేశం పార్టీ యువ నాయకులు గుగ్గిళ్ళ చాణుక్య శుక్రవారం ఉదయం పాద యాత్ర చేయడం ప్రారంభించారు. ఈ పాదయాత్రకు మద్దతు తెలిపిన తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధికార ప్రతినిధి వేల్పుల సుబ్రహ్మణ్యం మరి యు తెలుగుదేశం నాయకులు మద్దతు తెలిపి ఆయన వెంట నడిచారు.

చంద్రబాబును కలిసిన ఆది, భూపేష్

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ఉండవల్లి టీడీపీ కార్యాలయంలో టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని జమ్మలమడుగు ఎమ్మెల్యే చదిపిరాళ్ల ఆదినారాయణరెడ్డి, నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి కలిశారు. ఈ సందర్భంగా చంద్ర బాబుకు వారు శుభాకాంక్షలు తెలిపా రు. చంద్రబాబు నాయుడు నేతలను అభినందించారు. అనంతరం నియోజ కవర్గ సమస్యలపై చర్చించారు. చంద్ర బాబును కలిసిన వారిలో ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్, కిసాన్‌మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సి.గోవర్ధన్ రెడ్డి, బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు డా.రాజేష్‌రెడ్డి కూడా ఉన్నారు.

ముగిసిన గ్రంథాలయ వేసవి శిక్షణా శిబిరం

విశాలాంధ్ర-గాలివీడు: మే 15 న ప్రారంభించిన గ్రంథాలయ వేసవి శిక్షణా శిబిరం శుక్రవారం ముగిసినట్లు లబ్రేరియన్ రామచంద్రా నాయక్ పేర్కొన్నారు.వేసవి శిక్షణలో భాగంగా హ్యాండ్ రైటింగ్‌పై శిక్షణ, కథలు చదవడం, చిత్రలేఖనం, మెడిటేషన్, తెలుగు పద్యాలాపనపై తరగతులు, నీతికథలు,జాతీయ నాయకుల జీవిత చరిత్రలు,క్విజ్ పోటీలు నిర్వహించారు. అత్యుత్తమ ప్రదర్శన కనబరచిన విద్యార్థులకు బహుమతుల ప్రధానం చేశారు. ఈకార్యక్రమంలో తల్లిదం డ్రులు,విద్యార్థులు పాల్గొన్నారు.